THE ANDHRAPATRIKA (WEEKLYEDITION) MADRAS.

ఆంధ్రపత్రిక



Regd. No M. 8745 సంపుటం 39. సంచిక 164 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. ఆదివారం 14-9-1952 వెల 2 అణాలు. హాలి 0-2-4.

ఇందూర్‌లో అఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశం ప్రారంభం

ప్రపంచ శాంతిసాధనకు త్వరలో కమ్యూనిస్టు దేశాల ప్రతిపాదన

పెకింగ్ సభలో వెల్లడి కాగలదని సోవియట్ సన్నిహితవర్గాల సూచన

యునైటెడ్ నేషన్సు, సెప్టెంబరు 13 : కొరియాలోను, ఇంకా ఆసియాలోని ఇతరభాగాల్లోనూ, శాంతిని ఏర్పాటు చేయడాన్ని పురస్కరించుకొని, రష్యా, దాని ఉపగ్రహ రాజ్యాలు సమగ్రమైన ఒక శాంతి పథకాన్ని ఈ నెల లోపుగా పశ్చిమరాజ్యాలవారి ముందు వుంచగలవని, సోవియట్ నయతంత్రవేత్తలకు సన్నిహితులుగా వుంటున్నవారు అంటున్నారు.

సెప్టెంబరు చివరివారంలో పెకింగులో జరుగనున్న శాంతి సభలో బహుశా ఈసూచనలను ప్రకటింపబడటమే గాక, ప్రపంచింపబడవచ్చునని కూడా ఈవర్గంవారు అంటున్నారు.

ఈసోవియటు ప్రధాని స్టాలిన్, చైనా ప్రధాని ఛౌఎన్ లై మాస్కోలో [illegible]

హైదరాబాదు కొల్లులపై విచారణ

19 వ తేదీ ప్రారంభం

[illegible]

ఇప్పటికి 225 అరెస్టులు

[illegible]

కాంగ్రెస్‌లో ఇద్దరు పి.డి.ఎఫ్. సభ్యుల చేరిక

[illegible]

175 మంది సభ్యులుకల శాసనసభలో ఇప్పుడు కాంగ్రెసు వారిసంఖ్య 98

[illegible]

కాంగ్రెస్ వాదుల మౌనవ్రతం

—(౦)—

నెహ్రూ ఆశ్చర్యం

ఇందూరు, సెప్టెంబరు 12 : "తీర్మానంమీద మాట్లాడడానికి కాంగ్రెసువారెవరూ ముందుకు వెడికిపోవడం నా జన్మలో కిల్లా ఇదే తొలి అనుభవం" అని కాంగ్రెసు అధ్యక్షుడు జవహర్లాల్ నెహ్రూగారు ఇవాళ ఇక్కడ అన్నారు.

ప్రతిపాదన మీద అనుమోదం కూడా అయిన పిమ్మట "దానిని కట్టుగారి తీర్మానం మీద లేచి [illegible]

ప్రపంచ సమస్యలపై అధ్యక్షుడు నెహ్రూ సమీక్ష

"శతాబ్దాలుగా నిద్రాణమైయున్న ఆఫ్రికా మేల్కొన్నది. ఈసత్యాన్ని అఖిలప్రపంచం గుర్తించాలి"

ఇందూరు, సెప్టెంబరు 13 : నేటి మధ్యాహ్నం $2\frac{1}{2}$ గంటలకు అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశం "వందేమాతరం" ప్రార్థనలతో ప్రారంభమైంది. 300 మంది సభ్యులేగాక, ఎంతోమంది ఆహ్వానితులై వచ్చినవారు, ఆహ్వాన సంఘ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఈ సభకు హాజరైనారు. ఈ సభ రెండు రోజులపాటు జరుగుతుంది.

అ. భా. కాంగ్రెసు సభ్యులకు స్వాగతమిస్తూ ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కనయాలాల్ ఖాదీవాలా స్వదేశ సంస్థానాధీశులమీద సాగిన పోరాటంలో ఇందూరు ఎట్టిముఖ్య [illegible]

అన్నారు. ఇందుకు నవ్య భారత్ ఆయనకు ఎంతో ఋణపడి వుంది అని ఆయన స్పష్టం చేసారు.

నెహ్రూ నాయకత్వాన్ని గూర్చి కూడా శ్రీ ఖాదీవాలా మాట్లాడారు. [illegible]

(4 వ పేజీ చూడుము)

కాంగ్రెస్‌వాదులందరూ ఏశాఖకు చెందినా కలసి పని చేయాలి

అధ్యక్షుడు పండిట్ నెహ్రూ ఉద్బోధ

ఇందూరు, సెప్టెంబరు 12 : [illegible]

(4 వ పేజీ చూడుము)

నిజాం నిరంకుశ విధానాన్ని కాశ్మీరుఎన్నడూఅభిమానించలేదు

రాజరికాలు ఏ మతానికి చెందినా అంతరించాల్సిందేనని అబ్దుల్లా ఉద్ఘాటన

ఇందూరు, సెప్టెంబర్ 12 : "హైదరాబాదులో నిజాము పరిపాలన యథాప్రకారంగా వుండాలనే సూత్రానికి కాశ్మీరీలు ఎన్నడూ కట్టుబడి వుండలేదు" అని కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ మహమ్మద్ అబ్దుల్లా [illegible]

(4 వ పేజీ చూడుము)

"దేశ దారిద్ర్యం నోటిమాటలతో, సభా తీర్మానాలతో తీరదు"

ఇందూరు, సెప్టెంబరు 13 : [illegible]

అనకట్ట నిర్మాణానికి ఖైదీలు

—(౦)—

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు

లక్నో, సెప్టెంబరు 12 : ఉత్తర ప్రదేశ్ జెయిళ్లలో దీర్ఘకాల శిక్షలనుభవిస్తున్న 2 వేల మంది ఖైదీలను రాష్ట్ర ప్రభుత్వంవారు చంద్రరాభువా అనకట్ట నిర్మాణం పనులకు వినియోగించారు.

బెనారెస్ జిల్లా జెయిలును వీరికి నివాస కేంద్రంగా ఏర్పాటు చేశారు. అక్టోబరు 2-వ వారంనుంచి వీరు తమ తమ పనులకు ఉపక్రమిస్తారు.

ఈ ఖైదీలందరూ ఆ కేంద్రంలో స్వేచ్ఛా వ్యక్తులుగా మెసలవచ్చు. భార్యా బిడ్డలను కలుసుకొని మాట్లాడడానికి వీరికి అవకాశ మివ్వబడుతుంది. తక్కిన కార్మికులకువలెనే వీరికికూడ మామూలుగా కూలీ వేతనాలిస్తారు. అయితే, వీరి [illegible] కేంద్రానికి అనతిదూరంలో సాయుధ రక్షక భటదళాన్ని పెట్టియుంటారు.

వాఫ్డ్ పార్టీ సంస్కరణకు నహాస్‌పాషా పూనిక

కార్యదర్శిసహా ప్రముఖ నాయకులు అనేకమంది తొలగింపు

కెయిరో, సెప్టెంబరు 13 : వాఫ్డ్‌పార్టీ నాయకుడు నహాస్‌పాషా ఆ పార్టీలోంచి పార్టీ కార్యదర్శి ఫాద్ సెరాగ్ ఎల్‌దీన్ ప్రభృతి అరెస్టయిన నాయకులను సస్పెండు చేస్తూ గతరాత్రి ఒక ప్రకటన చేశారు. ఈవిధంగా సస్పెండు చేయబడినవారిలో పూర్వం నహాస్ మంత్రివర్గంలో మంత్రులుగా పనిచేసిన మరియిద్దరు ప్రముఖ నాయకులుగూడా వున్నారు.

రాజకీయపార్టీల పునర్నిర్మాణాన్ని గూర్చి ప్రభుత్వం జారీచేసిన శాసనాన్ని పురస్కరించుకొని, వాఫ్డ్‌పార్టీని తాను సంస్కరిస్తున్నట్లు, పరిస్థితులు బాగుపడి, అరెస్టుఅయిన పార్టీసభ్యులు ఎవరు ఏమిటో తేలేవరకు అట్టివారి [illegible] ప్రకటనలో స్పష్టం చేసారు.

ఈజిప్టుపోలీసులు, సైనికులు ఇంకా ప్రముఖుల ఇళ్లను, కార్యాలయాలను సోదా చేసి, వ్యవహారపత్రాలనువాటిని వశపరుచుకుంటూనే వున్నారు. రేగు పోలీసులు మాజీరాజు ఫరూక్ ఎస్టేటుకు మేనేజరుగా పనిచేస్తున్న నజీబ్ సలీం అనే ఆయన్ని అరెస్టుచేసారు. ఈఅరెస్టుతో ఇంతవరకు ఇట్లా అరెస్టుఅయినవారిసంఖ్య 57 దాకా తేలింది.

[illegible] పత్రిక అల్ మొస్రి అన్నది. ఈజిప్టులో రాజరికాన్ని రద్దుచేసి, గణతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేయవలసిందని కోరుతూ వ్యాసాలు ప్రకటిస్తున్నది. మహమ్మదలీ రాకుమారుని స్విట్జర్లండ్ ప్రయాణాన్ని సైనికాధికార వర్గంవారు ఆమోదించారు. మతాదాయ సంస్థలను రద్దుచేయడంవల్ల విడుదల అయ్యే ధనంతో దేశంలో పరిశ్రమలను అభివృద్ధిచెయ్యాలని ప్రభుత్వం ఆశిస్తున్నది.

జనరల్ నజీబుకు జుల్ఫికార్ నా 'స్వయంకృతాపరాధం'

కెయిరో, సెప్టెంబరు 12 : అఫీసర్ల క్లబ్బులో జరిగిన విందువేళ మాజీ ప్రధాని అలీ మెహర్‌ను 'ఎక్సెలెన్సీ' అన్న బిరుదు నామంతో సంబోధించి [illegible]

బందరులో 'బాణా సంచా' ప్రేలుడులో 14 గురి దుర్మరణం

10 మంది స్త్రీలు: నల్గురు మగవాళ్లు

(స్వకీయ విలేఖరి)

బందరు, సెప్టెంబరు 13 : నిన్న ఇక్కడ జరిగిన బాణా సంచా ప్రేలుడులో (ఈ వార్త ఆంధ్రపత్రిక నిన్ననే ప్రచురించింది) చనిపోయినవారు మరి అయిదుగురు తేలారు. ఈ విషాద సంఘటనలో విగతజీవులైనవారు 10మంది ఆడవారూ, 4 గురు మగవారూ మొత్తం 14 మంది అన్నమాట.

ఆస్పత్రికి చేర్చిన 4 గురిలో ఇద్దరు నిన్న సాయంత్రం మరిద్దరు గతరాత్రి చనిపోయారు.

[illegible]

పోలీసు డిప్యూటీ సూపరెంటుకూరుకు నిప్పు పెట్ట ప్రయత్నం

[illegible]

హైదరాబాద్ పోలీసు ఉద్యోగుల అరెస్టు

హైదరాబాదు, సెప్టెంబరు 13 : [illegible]

పార్వతీపురం ఉప ఎన్నిక

కృషికార్ పార్టీ ఉపసంఘ సమావేశం

మదరాసు, సెప్టెంబరు 11: మదరాసు అసెంబ్లీ పార్వతీపురం నియోజకవర్గం ఉపఎన్నికకు అభ్యర్థిని నిర్ణయించుటకు నియమించబడిన ఉపసంఘ సమావేశం 16 తేదీ ఉదయం 8 గంటలకు పార్వతీపురంలో జరుగుతుందని ఉపసంఘ కన్వీనరు, కృషికార్ లోక్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న గారు ప్రకటిస్తున్నారు.

శ్రీకాకుళం జిల్లా రై. కూ. ప్ర. పార్టీ కార్యవర్గం

మదరాసు, సెప్టెంబరు 11: పార్వతీపురం నియోజకవర్గ ఉప ఎన్నికకు అభ్యర్థి నిర్ణయము మొదలగు విషయములను చర్చించుటకు శ్రీకాకుళం జిల్లా రైతుకూలి ప్రజాపార్టీ కార్యవర్గం 16 తేదీ ఉదయం 10 గంటలకు పార్వతీపురంలో జరుగుతుందని కార్యదర్శి శ్రీ నందకృష్ణమూర్తి వ్రాస్తున్నారు.

మాజీ గీతపనివారు

ముఖ్యమంత్రివద్దకు రాయబారం

మదరాసు, సెప్టెంబరు 12: ఆంధ్ర కృషికార్ లోక్ పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న నాయకత్వమున పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలలోని మాజీ గీతపనివారి సంఘనాయకులు యివ్వాళ ఉదయం ముఖ్యమంత్రిని కలుసుకొని తీపికల్లు గీసుకొనుటకు తత్క్షణం వృత్తిన్యాయం ఇప్పించవలసిందిగ కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిలోని కోరికలను పరిశీలించగలమని చెప్పినట్లు తెలుస్తున్నది.

రాయబారులు తిరువారి మద్య నిషేధమంత్రిని కలుసుకొని విజ్ఞప్తి కాపీ నొకదానిని వారికిచ్చి సమర్పించారు.

కృష్ణానది పడవ ప్రమాదం

రాష్ట్రప్రభుత్వ ప్రకటన

మదరాసు, సెప్టెంబరు 12: కృష్ణా ఆనకట్ట మరమ్మతుగురించి ఇటీవలి ఇంజనీర్ల దుర్మరణం గురించి మదరాసు ప్రభుత్వం నేడీ క్రిందిప్రకటన చేసింది:- "సీతానగరం వైపునుండి 480 అడుగుల దూరంలో ఆనకట్ట దెబ్బతిన్నట్లు తెలిసినందున సెప్టెంబరు 8 న విజయవాడ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తనిఖీ చేశారు. పట్టీలను ఎత్తుటకు ఉపయోగించే ఈ చివరినుండి 3 వ పట్టీ పట్టీలు దాటిపోవుటకు వీలు లేకుండా పోయింది. అజమాయిషీ అనంతరం ఆనకట్టను మరమ్మతు చేయుటకు రింగ్ బండింగ్ ద్వారా కాఫర్ డామును ఏర్పాటుచేయుటకు నిశ్చయించారు. డెల్టా రైతులకు నీటి నష్టం యిక ఆటంకం ఏర్పడుటవలన వెంటనే చర్య తీసుకొనుట అవసరమని భావించబడింది.

సూపరింటెండింగ్ ఇంజనీరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, అసిస్టెంటు ఇంజనీరు, అపట్టు మరి కొందరితో కలిసి మర్నాడు 9 తేదీన ఈరింగ్ బండింగ్ ఏర్పాట్లను చూచుటకు వెళ్లారు. సూపరింటెండింగ్ ఎలా రింగ్ బండ్ వేయ నుద్దేశించిందీ స్పష్టంగ తెలియుటలేదు కాని ఇసుకబస్తాలతోనూ ఇసుకనింపిన బల్లకట్టులను ముంచుటద్వారాను వేయదలచినట్లు అర్థమౌతుంది. డిపార్టుమెంటుకు చెందిన "హాస్ లాక్" అనే స్టీమరును ప్రవాహం ఎగువన లంగర్ వేశారు. ఒక చిన్న "పంట్"ను నదీ గర్భంలో లంగర్ వేసి జాగ్రత్తగ ప్రవాహం ఎగువన లంగరు వేసిన స్టీమరుకు ఒక వైపు దిగువన పట్టర్ ... ఒక మట్టర్ కు త్రాళ్లతో కట్టారు "జై" డిపార్టుమెంటల్ పెట్రోలు లాంచి ప్రక్కనే వుంది. దాని మీదుగనే ఆఫీసర్లు ఒడ్డునుంచి బల్లకట్టుమీదకి వెడుతూ వుంటారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ వేపా కృష్ణమూర్తి ఎగ్జిక్యూటివు ఇంజనీరు శ్రీ డి. కృష్ణమాచారి యీ చిన్న బల్లకట్టుమీదనుంచి ప్రవాహమును, వీనిని పరిశీలిస్తూ వున్నారు. దాదాపు సూర్యాస్తమయం అయ్యేటప్పటికి ప్రవేటు స్టీమరు త్రోసుకొని వస్తున్న ఇసుక బస్తాల బల్లకట్టునుండి కొన్నింటిని నదిలో దింపాలని పుత్తర్వు చేసినట్లు తెలుస్తున్నది. ఈ బల్లకట్ట చిన్న బల్లకట్టును సమీపించినప్పుడు ఏమి జరిగిందో స్పష్టంగ తెలియుటలేదు. రెప్పపాటులో ఈ సంఘటన జరిగి వుండాలి. లభ్యమైన సాక్ష్యంతోనే ఏదో వూహించుకోవాలి. ఇంజనీర్లు వున్న బల్లకట్టుత్రాళ్లు తెగినట్లున్నూ, దాంతో బల్లకట్టు ఒరిగిపోయినట్లున్నూ తెలుస్తోంది.

ఇంజనీర్లు బల్లకట్టునుంచి నదిలో అప్రమాదంగా పడిపోయి వుండాలి లేదా దగ్గరఉన్న "జై" లాంచిలోకి దూకేయత్నంలో నదిలోకి కొట్టుకుని పోయివుండాలి. చిన్న బల్లకట్టు, ఇసుక ...

కమ్యూనిస్టుల దుష్ప్రచారము

హరిజన విద్యార్థులకు వ్యవసాయకూలీలకు హెచ్చరిక

ఒంగోలు, సెప్టెంబరు 10: "ఒంగోలు తాలూకాలోని కొందరు ఎం. ఎల్. ఏ.లు హరిజన హాస్టళ్ళను పాడు చేయాలన్న ఉద్దేశ్యంతో, హాస్టల విద్యార్థులు, ప్రభుత్వమును, హాస్టలు మేనేజర్లను ఎదిరించవలెనని దుష్ప్రచారం చేస్తున్నారు. హరిజనవిద్యార్థులను కమ్యూనిస్టులుగా తయారు చేయుటకే యీ దుష్ప్రచారం సాగిస్తున్నారు. హరిజన క్రైస్తవ, వెనుకబడిన జాతుల విద్యార్థులు యీ మోసమునకు గురికావద్దు" అని హెచ్చరిస్తూ యీ నెల 7 వ తేదీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీ కాంగ్రెసు అధ్యక్షులను ఎ. వి. కేశవరావుగారి అధ్యక్షతను జరిగిన ఒంగోలుతాలూకా వ్యవసాయ కూలీ కాంగ్రెసు కార్యకర్తల మహాసభ తీర్మానించారు.

"కంట్రోళ్లు పోవాలని గత ఎన్నికలలో ప్రచారము చేసిన కమ్యూనిస్టులు యిప్పుడు ప్రభుత్వం కంట్రోళ్లు తీసివేయగానే, బీదలకు ధాన్యం దొరకకుండా చేసివారని ప్రచారం చేస్తున్నారు. కమ్యూనిస్టులు ప్రభుత్వములోకి వచ్చినఎడల తలా 5 ఎకరాలు భూమి పంచియిస్తామని ఒకవంక చెబుతూ, మరోవంక భూస్వాముల సైసర్చార్జీ విధించడం అన్యాయమంటున్నారు. ఇలాంటి ప్రచారానికి లోనుకావలదని వ్యవసాయకూలీలను హెచ్చరిస్తూ యింకో తీర్మానం చేశారు.

ఈ సభకు వచ్చినవారిలో నెల్లూరుజిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెసు అధ్యక్షుడు జి. కోటయ్య, దున్న సుబ్బారావు, రావూరి రత్నం బత్తులకోటయ్య, కె. సాపయ్య, వీరేపల్లి కోటలింగం, బలిగె దేవదాసు, నాపూరి వెంకటస్వామి, పత్రాఅయ్యన్న గారలు ఉన్నారు.

వర్షాభావంవల్ల తాలూకాలో కరవు పరిస్థితి ఏర్పడినవని, కరవు నివారణ పనులు ప్రారంభించి వ్యవసాయకూలీలను కాపాడవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నందికొండ, సిద్ధేశ్వరం, పులిచింతల ప్రాజెక్టులను శిఫార్సు చేసినందుకు ఖోస్లా కమిటీవారిని అభినందించారు.

1949 వరదలలో ఇండ్లు కొట్టుకొనిపోయిన హరిజన, తదితర వెనుకబడిన జాతులవారికి నివేశన స్థలములు యిప్పించవలెనని, పల్లెటూళ్ళలో బ్రాంచి పోస్టుమాస్టర్లపదవులు, హరిజనులకు, క్రైస్తవులకు యిప్పించవలెనని ప్రభుత్వమువారు కేటాయించిన దామాషా ప్రకారం అన్నిశాఖలలో ఉద్యోగాలిప్పించవలెనని, దేవాలయ మాన్యముల తాలూకు భూములు వేలముద్వారా వాళ్ళు కిస్తుటగాక, భూములేని వ్యవసాయకూలీలకే సాగుకు యిప్పించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ మరి కొన్ని తీర్మానాలు చేశారు.

అడ్ హాక్ కమిటీ: తాలూకా వ్యవ...

రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికల హడావిడి

రాజమండ్రిలో పోటీలేకుండా మరి నలుగురి ఎన్నిక

రాజమండ్రి, సెప్టెంబరు 11: ఈ పురపాలకసంఘ ఎన్నికలకు దరఖాస్తులు వేసినవారు కొందరు వాటినిఉపసంహరించుకొన్నందున మరి నలుగురు పోటీలేకుండా ఎన్నికైనారు. ఈ విధంగా ఎన్నికైనవారు. సప్పా అప్పలస్వామి (స్వ) 20 వ వార్డు జనరల్ సీటు, బొడ్డు నారాయణమ్మ (20 వ వార్డు స్త్రీ రిజర్వుసీటు) కలిమిరెడ్డి, అప్పలస్వామి ఇప్పుడు వైస్ చైర్మన్ (21 వ వా) అడ్డేపల్లి వివేకానందదేవి (27 వ వార్డు స్త్రీ రిజర్వుసీటు) గార్లు. ఈనాటికి 49 మంది నామినేషనులు ఉపసంహరించుకున్నారు. పోగా మిగిలిన 28 సీట్లకు 101 మంది అభ్యర్థులున్నారు. ఇప్పటి చైర్మన్ ఎ. బి. నాగేశ్వరరావుగారితో 10 వ వార్డులో యాళ్ల సూర్యారావు (కమ్యూ) బత్తిన సరదేశి (పిడి వర్కర్సుపార్టీ) పోటీచేస్తున్నారు. ఇదివరలో ఇద్దరు పోటీ లేకుండా ఎన్నికైనట్లు తెలిసినదే. వీరిలో కతేజాబేగం, కడప రామసుబ్బమ్మ గారు ఉపసంహరించుకొన్నందున, 19 వ వార్డుకు పోటీ లేకుండా ఎన్నికైనది. రామసుబ్బమ్మ గారు 4 వ వార్డులో జె. పి. వి. సుబ్బాలక్ష్మిగారితో పోటీచేస్తున్నారు. పాతసభ్యులలో వి. బాలసుబ్బయ్య, జయరాఘవులునాయుడు, అబ్దుల్ రజాక్, డాక్టర్ మోజెస్ తప్ప మిగతా అంతా పోటీచేస్తున్నారు. చైర్మన్ పి. శేషయ్యశెట్టిగారికి మోకా వెంకట సుబ్బయ్యగారు పోటీనిలిచారు. షెడ్యూలుజాతులకు రిజర్వు చేసిన ఒక్కస్థానానికి 4 గురు పోటీ చేస్తున్నారు. (స్వ. వి.)

శ్రీకాకుళంలో 3 సీట్లకు పోటీలేని ఎన్నిక

మిగతా 17 సీట్లకు 44 గురి పోటీ

శ్రీకాకుళం, సెప్టెంబరు 9: ఈ పురపాలక సంఘంతాలూకు 20 స్థానాలకు మొత్తం 59 మంది నామినేషన్లు వేశారు. వీరిలో తిమ్మరాజు వెంకటశివరావు, దిమమూర్తి విశ్వనాథ గార్ల నామినేషన్లు పరిశీలనలో నిరాకరించబడినవి. మిగతావారిలో 3, 4 వార్డుల జనరల్ సీట్లకు 4 వ వార్డు రిజర్వుసీటుకూ వరుసగా ఇప్పి లక్ష్మీనారాయణ కత్తిరిశెట్టి వెంకటకృష్ణారావు, అరుసుల వెంకటన్న గార్లు ఒక్కొక్కరే నామినేషన్లు వేసినందున వారు పోటీ లేకుండా ఎన్నికైనట్లు ప్రకటించబడినది. మిగతా 17 సీట్లకు 44 గురికి పోటీ జరుగుతున్నది. స్వ. వి.

భీమునిపట్నంలో 4 గురి ఎన్నిక

మిగిలిన 12 స్థానాలకు 29 మంది పోటీ

భీమునిపట్నం, సెప్టెంబరు 9: ఈ పురపాలకసంఘం 16 స్థానాలకు 33 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికోద్యోగి నేడు పరిశీలనానంతరం అన్నీ సక్రమంగా ఉన్నట్లు ప్రకటించారు వీరిలో 2, 9, 13, 14 వార్డులకు కలుగోట్ల సూర్యనారాయణరాజు వూతి వరసింహం, మైలిపల్లి సత్తిరాజు ఏకుల జగ్గారావుగార్లు ఒక్కొక్కరే నామినేషన్లు వేసినందున వారు పోటీ లేకుండా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ నలుగురూ స్వతంత్రులే. మిగతా 12 స్థానాలకూ యీ దిగువ 29 మంది వార్డు వారీగా పోటీచేస్తున్నారు: 1-వా. జ: పోటీ చేస్తున్నారు కొయ్య పైడయ్య (కమ్యూ) ఈరి కృష్ణారావు (స్వ) 1-వా. రి. పందు గురుమూర్తి (స్వ) కింతాడ సురువులు (స్వ) 3-వా గొంతేల రమణయ్యలు (స్వ) వాసు సత్యనారాయణ (స్వ) 4-వా కవి గొట్ల శ్రీరామమూర్తి (స్వ) బచ్చు బుగత కౌసల్య (స్వ) మార్గాన సత్యనారాయణ (స్వ) 5-వా బెసెరికల అప్పలరాజు (స్వ) కెముకుర్తి వెంకటసున్నయ్య (స్వ) 6-వా రాయపూడి అప్పారావు (స్వ) అకుల శివాజీరావు (స్వ) అకుల అప్పా...

తిరుపతిలో 4 గురి ఎన్నిక

తిరుపతి, సెప్టెంబరు 11: ఈ పురపాలకసంఘ ఎన్నికలకు నామినేషనులు వేసిన 63 మందిలో 15 గురు ఉపసంహరించుకున్నారు. ఇందువల్ల మున్సురున్నూ అసలు పోటీ నామినేషనే లేనందువల్ల ఒకరున్నూ పోటీలేకుండా ఎన్నికైనారు. వారిపేర్లు కె. వెంకటరంగయ్యశెట్టి [మాజీ చైర్మన్] వి. వెంకటముని శెట్టి మాజీ [వైస్ చైర్మన్] కె. స్వామిశెట్టి, పి. వీరరాఘవులురెడ్డి.

హొసపేటలో 4 గురి ఎన్నిక

హొసపేట, సెప్టెంబరు 9: ఈ పురపాలక సంఘమునకు 4 వార్డుల నుండి శ్రీయుతులు కె. మహాబలరావు, తారేవాళ్లి ధర్మప్పం ఆసుండి కృష్ణరావు, మద్రి స్వామప్ప (అడ్వొకేట్) గారలు పోటిలేకుండా ఎన్నికైనారు మిగతా 20 వార్డులలోనూ 107 గురు పోటీ చేస్తున్నారు. స్వ. వి.

మద్రాసు కార్పొరేషన్

మద్రాసు, సెప్టెం 12: మదరాసు కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రభుత్వం సిరామరక ఓటింగు పద్ధతిని ప్రవేశపెట్ట నిశ్చయించినట్లు తెలుస్తున్నది. పూర్వం ఇట్టి పద్ధతిలేదు. మొన్నటి జనరల్ ఎన్నికలలో ఈపద్ధతివచ్చింది. ఇప్పుడు దానినే, ఈ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంలోనూడా ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం నిశ్చయించినటు తెలుస్తున్నది.

అంతే కాక, ఈ కార్పొరేషన్ ఎన్నికలలో పోలింగు సాయంత్రం ఆరుగంటలకే ఆపివేస్తారు. క్రిందటి ఎన్నికల్లో రాత్రి 8, 9 గంటల వరకు గూడా ఓటు చేయనిచ్చారు. ఇప్పుడు అట్లాకాక, ఏరోజు పోలింగు ఆరోజు సాయంత్రం ఆరు గంటలతో ముగిసిపోతుంది.

మద్రాసుహార్బరునియోజకవర్గంలో (1) అజీజ్ అన్‌దీన్ (2) మహమ్మద్ యూసఫ్ ఈ ఇద్దరు తమ నామినేషన్లను ఉపసంహరించుకొన్నారు. ఇదే నియోజక వర్గంలో అబ్దుల్ ఖాదర్ అభ్యర్థిత్వానికి ఆక్షేపణలు వచ్చాయిగాని, కమిషనర్ వాటిని త్రోసి పారవేసారు. ఇదే విధంగా సౌత్ బేబరు నియోజక వర్గంలో శ్రీ రామస్వామి అనే అభ్యర్థి విషయంలో అతడు ఓటరుకాదని, ఓటర్ల లిస్టులో అతని పేరు సరిగా నమోదు కాలేదని అభ్యంతరాలు వచ్చాయి. అట్టి అభ్యంతరాలు ఓటర్ల లిస్టును పరిశీలిస్తున్న సందర్భంలో చేయ...

క్షామ బాధితులకు రామకృష్ణమిషన్ సేవ

మాసపేటపౌరుల కృతజ్ఞత

కాంగ్రెసు ప్రచారం

మరాట్వాడా పోషలిస్టుల అభిప్రాయం

చీరాలలో 24 సీట్లకు 116 గురి పోటీ

కడపలో పోటీలేకుండా ఒకరి ఎన్నిక

మిగతా 23 స్థానాలకు 66 గురు పోటీ

ఒకే కొన్సుకు ముగ్గురు విడుదల జననం

కొట్టగిద్ద రాజగోపాలరావుగారి సానుభూతి

కల్లూరుపాలెం జమీన్ రైతు సభ

సాగుచేసుకుంటూ శిస్తుచెల్లిస్తున్న భూములకు పట్టాలివ్వాలని అభ్యర్థన

చిత్తూరు, సెప్టెంబరు 10: కల్లూరుపాలెం జమీన్ రైతులమహాసభ మొన్న 7 వ తేదీ మధ్యాహ్నం కల్లూరుట్రావలర్స్ బంగళాలో, టి. ఎన్. వెంకటసుబ్బారెడ్డి ఎం. ఎల్. ఎ. గారి అధ్యక్షతన జరిగినది. జిల్లాలోని ఎం. ఎల్. ఎలు తదితరులుగూడా హాజరైనారు. చిత్తూరుతాలూకా కాంగ్రెసు కార్యదర్శి వి. మునుస్వామినాయుడు ఎం. ఎల్. ఎ. గారు సభకులకు స్వాగతం చెప్పిన పిమ్మట జిల్లా కాంగ్రెసు కార్యదర్శి డి. శ్రీనివాసఅయ్యంగారు మహాసభను ప్రారంభిస్తూ జమీందారీలను ప్రభుత్వం వశం చేసుకున్నది. ఈ ప్రభుత్వం మనది. మనకష్టాలీడేరగలవు. కమ్యూనిస్టుల దుష్ప్రచారాన్ని నమ్మవద్దు" అని హెచ్చరించారు.

బి. కృష్ణమూర్తి ఎం. ఎల్. ఎ. జాతీయపతాకము నెగర వేశారు. అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ ప్రజలు శాసనసభ సభ్యులతో సహకరించవలెనని, విజ్ఞప్తి చేశారు. ఆదికేశవులునాయుడు ఎం. ఎల్. ఏ, డి. రాం బ్రహ్మం ఎం. ఎల్. ఏ. గారలుగూడా సభలో మాట్లాడారు.

టి. కె. టి. ఎస్. ఆర్. తాతాచారి గారు పాలకేంద్రము ప్రారంభించారు.

ఫార్వర్డు బ్లాకు ఆశయం

ఇండియా పాకిస్థాన్ల ఐక్యముని శీలభద్రయాజి ప్రకటన


బరంపురం, సెప్టెంబరు 11: ఇండియా పాకిస్థానులను ఏకం చేసి సామ్యవాద భారత రిపబ్లిక్ ఏర్పాటు చేయడమే ఫార్వర్డుబ్లాకు లక్ష్యమని, ఇందుకోసం తాము ప్రజల సామ్యవాద విప్లవానికి సన్నద్ధపరుస్తారని అఖిలభారత ఫార్వర్డు బ్లాకు ఉపాధ్యక్షుడు పండిట్ శీలభద్రయాజి అన్నారు.

యాజి నిన్న నిక్కానస్థానిక ఫా. బ్లాకు ఏర్పాటు చేసిన సభలో ఉపన్యసించారు. భారత జాతీయ కాంగ్రెసు ప్రజలకు ఎన్నో ద్రోహాలు చేసిందనీ, బూర్జువా కాంగ్రెసు ప్రభుత్వాన్ని ప్రజలు పడద్రోయాలని ఆయన అన్నారు. సోషలిస్టు ప్రజాపార్టీలతోనూ, ఫా. బ్లాకుకూ అదర్శాలలోనూ, ఇతర త్రోసూ కూడా విభేదాలున్నవనీ, కమ్యూనిస్టులతో కూడా తమకు రాజకీయ విభేదాలున్నవని అందుచేతనే వాటితో తమకు పొత్తు కుదరదని ఆయన అన్నారు. అయితే, కర్షక కార్మి...

...పలు, ఆహారం, పౌరస్వాతంత్ర్యాలు, ఎన్నికలు మొదలైన వాటిలో వామపక్షాలతో కలిసి పని చేయడానికి తాము సిద్ధమేనన్నారు.

కమ్యూనిస్టుల అభివృద్ధి నిరోధక విధానాలు

...ఆయన విలేఖరులతో ప్రసంగిస్తూ, కమ్యూనిస్టులు ఈ నాడు తామే విప్లవకారులుగా చెప్పుకుంటున్నారు... కాంగ్రెస్ కూడా ఇట్టి దానికి అంగీకరించదని అన్నారు... కమ్యూనిస్టులు సామ్యవాదాన్ని, ముఖ్య పరిశ్రమలను జాతీయం చేయడానికి ప్రతికూలంగా వున్నారనీ, తమ పార్టీ అవి కోరుతుం దనీ కూడా ఆయన అన్నారు. ప్రస్తుత సంఘ వ్యవస్థలో తీవ్రమైన మార్పులు చెప్పగానే, ... ప్రభుత్వం ఏర్పాటైనా కూడా ఇప్పటి దురలవాట్లను పూర్తిగా తొలగించి, పరిపాలన యంత్రాంగం ఒకింటట్లు చేయాలని ఆయన అన్నారు.



ఆనకట్టవద్ద ప్రమాదం ఎలా జరిగింది?

ప్రమాదానికి లోనై బయటపడిన ఒకరు తెల్పిన వివరాలు

విజయవాడ కృష్ణ ఆనకట్టవద్ద మంగళవారం సాయంత్రం జరిగిన ప్రమాదాన్ని గురించి మరికొన్ని వివరాలు ఈ క్రిందివిధంగా తెలిశాయి.

ఆ ప్రమాదంలో చిక్కుకొని అదృష్టవశాత్తు బ్రతికి బయటపడ్డ ఒకరు ప్రమాదం ఎలాజరిగిందీ యీ క్రింది విధంగా వివరించారు.

"కృష్ణానది ఆనకట్టకు సీతానగరం వైపు కొన్ని తలుపులు పడిపోయాయి. ఆరోజు సాయంకాలం పని అక్కడే జరుగుతున్నది. స్టీములాంచి (బోట్సులో 1) ఆనకట్ట తలుపులు పడిపోయిన చోటికి కొంతదూరంలో నిలిచివున్నది. లాంచీకి రెండువైపులా వున్న పెను పడవలు రెండు మోకులతో ఒక పంటు (2) ను ఆనకట్టకు సమాంతరంగా నిలిపివుంచారు. లాంచీకివున్న మరొక మోకుకు ఒకమోకుతో యింకొకపంటు (3) ను కట్టేశారు. ఈ 3 వ పంటు నే మరొకమోకుతో ప్రాజెక్టుగోడకు కట్టేశారు. రెండు వేపులా కట్టబడివున్న పంటు (2) ను తాళ్లు కొంచెం కొంచెంగా వదులు చేస్తూ, బొమ్మలో చూపినచోటుకు వచ్చాక లంగర్లువేసి నిలకట్టివుంచారు.

స్టీములాంచికి కూడా, రెండువైపులా లంగర్లు వేశారు. అప్పటికి 'ఫ్లవ్' యంత్రాన్ని కూడా ఆనకట్టమీదికి తీసుకు వచ్చి నిలకట్టి దానికి కూడా 4 వ పంటును కట్టేశారు.

"ఆనకట్ట తలుపులు పడిపోయిన చోట కొంతదూరంలో యిసుక బస్తాలను జారవిడిచి, అక్కడ ఒక స్టర్ డామ్ను కట్టి ప్రవాహ వేగం కొంత వరకు అరికట్టాలని నిశ్చయింపబడింది. ఇసుక బస్తాలు జారవిడవటానికి కావలసిన సన్నాహాలన్నీ పూర్తి అయినాయి. అప్పటికప్పుడే సాయంకాలం అయినందువల్ల, యీ ఆరోజు పని చాలిద్దామని అనుకొన్నారు. కొంతసేపటికి శేషా కృష్ణమూర్తి గారు కూడా అందుకు ఒప్పుకొన్నారు.

"ఇంతలో యిసుక బస్తాలు నింపు కొని పడవలు వచ్చాయి. ఈ బస్తాలను జారవిడుద్దామనుకొన్న చోట లోతు ఎంత వున్నదో ఆ సంగతి తెలుసుకొందామనుకొన్నారు ముందుగా ఒక బస్తాను తాడుకట్టి నీటిలో దించి చూదామనుకొన్నారు. ఇసుక బస్తాలను తెచ్చిన పడవను కొద్దిగా దగ్గరకు రావలసిందని ఆదేశించారు.

"రెండు పంట్లకు మధ్యనుండి నీరు జోరుగా ప్రవహిస్తున్నది. ఇసుక పడవ దగ్గరకు జరిగింది. నీటిజోరువల్ల రెండోపంటుకు కొద్దిగా తాకిడి తగిలింది. ఇంతలో ప్రాజెక్టు గోడకు 3 వ పంటుకు కట్టినతాడు, పంటుకు కట్టినచోట ముడి వూడింది. ప్రవాహవేగానికి పంట కొట్టుకొని పోసాగింది. దాంతో యీ పంటకు స్టీములాంచి (1) కి కట్టినతాడు తెగిపోయింది. అప్పుడే "ఫ్లవ్" యంత్రానికి కట్టిన తాడు కూడా తెగిపోయింది. పంటు (3) ప్రవాహంలోకి పోతున్నది.

"ఈ పంటులో యింజనీర్లతోపాటుగా మరి పన్నెండుమంది పనివాళ్లు వున్నట్లుగా చెప్పబడింది. పంటు ఎప్పుడైతే ప్రవాహంలో కొట్టుకు పోవటం జరిగిందో, అప్పుడే ఆ పంటులోని వారంతా—ఒక్కరుతప్ప—నీటిలో పడిపోయారు. మరణించిన 8 ...

...

పడవ ప్రమాదంలో మరణించిన అధికార్లు

సానుభూతి సూచకంగా విజయవాడలో హర్తాళ్

...

ధర్మవరం కృష్ణమూర్తిగారు

...

కమలి సూర్యప్రసాద రావుగారు

...

ఏ. సుబ్బారావుగారు

...

కొమ్మోజి రాఘవులుగారు

...

ఆంధ్ర సారస్వత పరిషత్తు

సప్తమ వార్షికోత్సవం

...

దక్షిణ ఆఫ్రికాలో శ్వేతేతర జాతుల సత్యాగ్రహం

సమితి చర్చించాలని సర్వసభ్య సమావేశానికి పదమూడు రాజ్యాల ప్రతిపాదన

యునైటెడ్ నేషన్స్, సెప్టెంబరు 12: దక్షిణఆఫ్రికాలో జాత్యహంకార విధానంవల్ల ఏర్పడుతున్న సంఘర్షణలను గూర్చి విచారింపవలసిందిగా సమితిని కోరడానికి 13 రాజ్యాల ఆసియా–ఆఫ్రికా వర్గంవారు నిశ్చయించుకున్నారు.

ఇందుకుగాను వీరు సమితి ప్రధాన కార్యదర్శికి పంపదలచుకొన్న ఈ త్తరం మీద ఏథియోపియా, లైబీరియా, తాయ్‌లాండులు సంతకం పెట్టటం లేదుగాని, సమస్యపట్ల అవి సానుభూతిని కలిగివుంటామే గాక ముందు ముందు దీనిని సమర్థించగలమని మాట ఇచ్చినట్లు తెలుస్తున్నది.

దక్షిణఆఫ్రికాలో ఈ జాతి అధుర్ణ నకు, దక్షిణ ఆఫ్రికా భారతీయుల సమస్యకు సంబంధంలేదని, అది వేరు, ఇది వేరు అని, ఈ వర్గం తెలియాను వ్యాఖ్యాతలు పేర్కొంటున్నారు.

సమితికి తాము ఈసమస్యను గూర్చి పంపుతున్న మెమొరాండంలో దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం ఈజాత్యహంకార విధానం సమితి మూలసర్యాలను, సమితి ...

... అరెస్టుచేసారు. వీరిలో 6 గురు స్త్రీలు. సత్యాగ్రహులు శాంతంగాను, అతి మర్యాదతోను వ్యవహరించినట్లు పోలీసు ఉద్యోగులు పేర్కొంటున్నారు.

దక్షిణ ఆఫ్రికాలో ఇప్పుడు సత్యాగ్రహులకు శిక్షలను కొంచెంయ దాత్రంగా విధిస్తున్నారు. రైల్వేలలో జాతి విభేదశాసనాలను ధిక్కరించినందుకుగాను 160 మందికి 15 పౌనుల జరిమానా, లేకపోతే, 90 రోజులఖైదు శిక్షగా పోర్టు ఎలిజబెత్ మేజస్ట్రేటు నేడు శిక్షలు విధించారు.

డా॥ దాదూ, ట్రాన్స్‌వాల్ కాంగ్రెసు అధ్యక్షపదవి రాజీనామా ఇచ్చారో, లేదో, ఇప్పుడు ద॥ ఆ॥ ...

...

శాసనోల్లంఘన ఉద్యమ తీవ్రత

కేప్‌టౌన్, సెప్టెంబరు 12: కేప్‌టౌన్ ప్రాంతంలో సైమన్‌టౌన్ రైలుస్టేషన్‌లో జాతిభేదశాసనాన్ని తిరస్కరించినందుకుగాను ద॥ ఆ॥ పోలీసులు 21 మంది ఆఫ్రికన్‌లను ...

...

ఆళవందార్ హత్యోదంతం:

బొంబాయినుంచి పోలీసుకస్టడీలో మీనన్ దంపతుల మద్రాస్ రాక

నిందితులకు పోలీస్ ప్రశ్నలు: హత్య జరిగినదన్న చోటు పరిశీలన

మద్రాసు, సెప్టెంబరు 13. ఆళవందార్ హత్య సందర్భంలో బొంబాయిలో అరెస్టు చేయబడిన పి. ని. మీనన్ ఈ ఉదయం బొంబాయి మెయిలులో మద్రాసు చేరారు. బొంబాయి పోలీసుకు చెందిన సబ్ ఇన్‌స్పెక్టరు ముహీద్దీన్, యిద్దరు కానిస్టేబుళ్ళు ...

... పరిశీలనకోసం ఇక్కడికి వచ్చారు. ఆయన అసిస్టెంటు కమీషనర్ ఎం. ఐ. దీనదయాళు, ఇన్‌స్పెక్టరు ఏ. రామనాథన్‌లతో, రాయపురంలోని సిమెటరీరోడ్డులోని 62-వ నంబరు ఇంటికి వెళ్ళారు. మీనన్ ఇది ...

...

సెకండరీ విద్యావిధాన సంస్కరణ

డా. లక్ష్మణస్వామి మొదలియార్ గారి అభిభాషణ

మద్రాసు, సెప్టెంబరు 13: సెకండరీవిద్య పూర్తిచేసేసరికి విద్యార్థి జీవితయాత్రలో ప్రవేశించి సంఘంలో అపూర్వమైన, వివేకుడూ అయిన పౌరుడుగా ఉండేట్టు విద్యావిధానాన్ని సంస్కరించాలని నిన్న సాయంత్రం డా॥ ఆర్కాటు లక్ష్మణస్వామి మొదలియారుగారు నగర హెడ్మాస్టర్ల సంఘంవారు క్రిష్టియన్ కాలేజి హైస్కూలులో ఇచ్చిన సన్మాన సందర్భాన చెప్పారు. విద్యామంత్రి డా॥ మల్లవరపు వెంకటకృష్ణరావుగారు ప్రాథమిక, మాధ్యమిక విద్యలను పూర్తిగా కొత్తమార్గాన్ని తొక్కించాలన్నారు.

కురువిల్లా జాకబ్ గారు సంఘం పక్షాన స్వాగతమిచ్చారు. విద్యావిధానంలో వచ్చిన మార్పులలో చాలావరకు తమ సంఘంవారు సూచించినట్లే ప్రభుత్వంవారు చేస్తున్నారనీ, సెకండరీ విద్యావిచారణసంఘ అధ్యక్షులుగా నియమించటం భాగ్యంగా ఉన్నదనీ, వారి అంతర్జాతీయ వ్యక్తిత్వాన్ని నివేదిక తయారుచేసేటప్పుడు వినియోగించ గలరని ఆశిస్తున్నామన్నారు.

విద్యామంత్రి డా॥ మల్లవరపు వెంకటకృష్ణారావుగారు యిట్లా చెప్పారు. మన దేశంలో ప్రాథమికమాధ్యమిక ...

...

మద్రాసు సత్యాగ్రహం

మద్రాసు, సెప్టెంబరు 13: ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి ప్రాయోపవేశ సత్యాగ్రహం చేస్తున్న డా॥ కపిలవాయి సీతారామారావుగారు ఈ సాయంత్రం 5 గం.లకు దీక్షను విరమిస్తారు. వారి స్థానే మద్రాసు వాస్తవ్యులు శ్రీ పి. ఆదినారాయణ, హైదరాబాదు వాస్తవ్యులు, హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు సభ్యులు, పూర్వపు అజాద్ హింద్ ఫౌజుకు చెందిన అబ్దుల్ లతీఫ్ గారు కొరవాస్తి వాస్తవ్యుడు మరొకరు ఉపవాసం ప్రారంభిస్తారనే రాయలసీమ నుంచి ఇతర ప్రాంతాల నుంచీ అనేకుంది సత్యాగ్రహంలో పాల్గొటానికి వ్రాస్తున్నారనీ, స్వామి సీతారాం అనుమతించిన వారి ఇందుపాల్గొంటున్నారనీ మద్రాసు నగర సత్యాగ్రహ కార్యదర్శి అమృతరావు గారు వ్రాస్తున్నారు.

ఓటు చేసినట్లు గుర్తు: నాగప్పగారి సూచన

మద్రాసు, సెప్టెంబరు 13. ...

...

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 13

బంగారు-వెండి నేటిమధ్యాహ్నం 1 గంటకు దవరకు 1-కి ఎద్దర్లు కొమ్మ పేట్సుబాటుకోవహ్ రు. 62.10.0 పెట్టాబంగారు తులం 92.2.0 మూన బంగారు 90.8-0 సీమవెండి తులం 100-! (రెడి) 164.0.0 వెండితులం 1-1 1.11.0

వేరుశెనగ: (531 వా 1-కి ఎక్సుకోప్టా గిడంగుల పెటెన్ - పేట్సుబాటుతో పహ్)

పెద్దసరుకు	రు.	160-0-0
"కదిరి"	రు.	165-0-0
వేరుశెనగనూనె ఎక్సుపెక్టర్ బిలో 3% (500వా.) రెడి రు. డెల్లరధర		330-33
బంగాళ మూనె (37½ వీసం. గం		
అంటుమార్కు	రు.	29-8-9
ఎం ఎస్. (బ్రాండ్ దళ్ళా)	రు.	29-8-9
వి ఎస్. ఆర్. బ్రాండు	రు.	29-8-9
ఎస్.	రు.	29-4-9
ఏ.	రు.	29-4-0

సముదం

500 వీసముల గంజారువ ఒకటికి

తిరువత్తూర్	రు	375-0-0
నరసారావుపేట		కు లేదు

పంచదార

పుగలూర్	రు.	88-5-5
సామల్‌కోట	రు.	89-4-0
వ్యారి	రు.	87-2-10
కిర్లంపూడి	రు.	90-91-8-9
తయ్యూరు	రు.	90-91-8-9

హైదరాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్య గారి పంకు బేరం.)

హైదరాబాద్, సెప్టెంబరు 13:

బంగారం తు. 1-కి	105-8-0
వెండి 100 తు.	138-0-0
పసుపు పల్లా	85-58
పెసలు	60-8-0
కందులు	52-0-0, 60-8-0
మినుములు	60-0-0-64-0-0
శెనగలు	56-0-0-57-0-0
ఉలవలు	29-40
కందిపప్పు పెద్దది	74-77
కందిపప్పు చిన్నది	7%-0-0
పెసరపప్పు	81-82
మినప పప్పు	86-88
వేరుశెనగపప్పు	88-8-0-89
ఆముదాలు	72-14-0
చింతపండు	60-75-0-0
మిర్చి	65-0-0, 105-0-0
కుసుమలు	52-0-0 55-8-0
సజ్జలు	11-0-0-12-0-0
ఆవాలు	12-0-0-12-8-0
ఉల్లిగడ్డలు	22-0-0 24-0-0
నువ్వులు	85-103-0-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, సెప్టెంబరు 13: ఇవాళ స్థానిక మార్కెట్‌లో వెండిబంగారం ధరలు నిలకడగా వున్నవి. వెండి నాణ్యమైనవి రు 161-9-0 161-15-0 బంగారం తులం రు. 90-13-0 90-4-0 సవరను రు 64-14-0.

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు.

దావా నెం. 4811/1952.

వాది: చంద్ర మోహన్ & కంపెనీకి సదరు కంపెనీ ప్రొప్రయిటరు యం.సి. మోహన్ చెట్టియార్.

ప్రతివాది: డి. వెంకమరాజు, సాకిన్ వెంకటరాజుకంద్రిగ, తిరుత్తణి పోస్ట.

ప్రతివాదికి నోటీసు యివ్వవలెను ఏమనగా, వాదిగారు ప్రతివాదికి సొమ్ముగా యిచ్చిన రు.1,046-8-3 లు రాబట్టుకొనుటకై పై దావా దాఖలు చేసినారనియు, సదరు దావా 17-9-52 ఉ॥ 10-30 గంటలకు 3-వ జడ్జిగారి యెదుట తీర్మానమునకై వాయిదా వేయబడినదనియు ఆనాడు ప్రతివాది స్వయముగా గాని, అడ్వకేటు ద్వారాగాని, హాజరు కానందున యీ దావా అతని పరోక్షంలో తీర్మానించబడును.

టి. త్యాగరాజన్, వాది అడ్వకేటు.

దక్షిణ రైల్వే

ప్రకటన

రైళ్లలో తరగతుల వసతి మార్పులు

దక్షిణ రైల్వేలో 1-10-1952 నుండి రైలుబండ్లలో ఈ దిగువ వివరించిన ప్రకారము ప్రయాణీకులు కూర్చుండు తరగతుల మార్పులు జరుపబడును.

1. మెయిన్ లైనులు

దిగువ వివరించిన స్టేషనులమధ్య మొదటి తరగతి వసతులు రద్దు చేయబడును.

...

2. బ్రాంచి లైనులు

...

మద్రాసు, 12, సెప్టెంబరు, 1952.

గంటల పంచాంగం

నందన సంవత్సర భాద్రపద బ॥ ఏకాదశి
1952 సం॥ సెప్టెంబరు 14 ఆదివారం
బ॥ ఏకాదశి రా 3-16 పున ప 12-4
వర్జ్యం రా 9-7 ల 10-55 కు.
బ॥ ద్వాదశి సెప్టెంబరు 15 సోమవారం
సా॥ ద్వాదశి 24-0 పుష్య ప 8-12
వర్జ్యం రా 5-41 ల.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర
యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము
పరమధర్మపథములకెల్లన్.-(మహాభారతము)

నందన సం॥ భాద్రపద బ॥ ఏకాదశి
ఆదివారం

విజయవాడ ఆనకట్ట

క్రిందటి మంగళవారం విజయవాడ కృష్ణానది ఆనకట్ట వద్ద సంభవించిన ఘోరప్రమాదంగురించి ప్రభుత్వం శుక్రవారం చేసిన ప్రకటన దీర్ఘంగా వున్నా ప్రమాదం ఎలా జరిగిందో వెల్లడించలేదు. వార్తాపత్రికలు ఇంతవరకూ ప్రచురించిన వివరాలను అనుకూలంగా క్రోడీకరించినట్లు కన్పిస్తుంది.

ఈ దారుణ ప్రమాదం గురించి ప్రభుత్వం ఒక అధికార ప్రకటనను చేయదలచినప్పుడు పూర్తి వివరములను సేకరించవలసి యుండెను. అధికారులు అట్టి వివరాలను సేకరించడానికి ప్రయత్నించినట్లే కన్పించదు. ఆనకట్టవద్ద గండి ఎప్పుడు ఏర్పడింది? అయిదారు నాళ్ల క్రితం విజయవాడపైన అత్యంత ప్రమాదకరమైన గండ్లు పడినప్పుడు ఆనకట్ట బునాదులను, ఆనకట్ట తలుపులను, ఆనకట్ట దిగువను వున్న కట్టడాన్ని పరీక్షించి అవి ఏ స్థితిలో వున్నదీ తెలుసుకున్నారా? ప్రతి సంవత్సరం వేసవికాలంలోపేటికి జరుగుతూ వచ్చిన మరమ్మత్తులు ఈ సంవత్సరం జరగలేదనే ఆరోపణలో ఎంత నిజం వున్నది? కృష్ణానదికి వరద వస్తున్న విషయం విజయవాడకు సకాలంలో, అవసరమైన జాగ్రత దర్యలు తీసుకోడానికి వీలుగా వర్తమానం అందిందా?

...దుకు ప్రభుత్వం తీసిన చర్యలు తీసుకున్నదా?

... వచ్చిన వార్తలను బట్టి ... గండి ఈ నెల ... వడి వుండాలి. ...

తెలుపవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. ఇక ముందు ఇలాంటి ఘోర ప్రమాదాలు సంభవించకుండా అవసరమైన కట్టుదిట్టాలు చేశామని ప్రజలకు హామీ ఇవ్వవలసిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. ఈ బాధ్యతలను ప్రభుత్వం ప్రజలు తృప్తి చెందేవిధంగా నిర్వర్తించగలదని ఆశిస్తున్నాం.

ఇంటర్మీడియేట్ పరీక్షలు

ఉత్తీర్ణులను మూడుతరగతులుగా విభజించడానికి నిర్ణయం

మదరాసు, సెప్టెంబరు 12: ఇంటర్మీడియటు పరీక్షలో ప్యాసు పొందటానికి యిప్పటివలె ఒకటిరెండు తరగతులలో ఉత్తీర్ణులు అయ్యేవారు మాత్రమే గాక యిదివరకు మల్లె మూడు తరగతుల ప్యాసు అనుమతించుటకు మదరాసు యూనివర్సిటీ అకాడెమిక్ కౌన్సిలు యీదినం వైస్ ఛాన్సలరు డా॥ పి. లక్ష్మణస్వామి మొదలియారు గారి అధ్యక్షతను సమావేశమై తీర్మానించింది. ఒకేపరీక్షలో అన్ని భాగాలలో ఉత్తీర్ణులైకొన్ని ప్రత్యేక పరీక్షా విషయాలలో 70% కంటే ఎక్కువ మార్కులను పొందగలవారు అట్టి సబ్జెక్టులలో గణ్యత బడసినట్లు గెంచుటయుకూడా తీర్మానం ఉద్దేశ్యమై యున్నది.

ఇండియన్ మెడికల్ కౌన్సిలు చేసిన సూచన ననుసరించి వైద్యబోర్డు వారు యం. బి. బి. యస్. పరీక్షకు సూచించిన రివైజ్డు విద్యాస్కీమును కూడా అకాడెమిక్ కౌన్సిలు వారు ఆమోదించారు.

ఈ స్కీముబట్టి యం. బి. బి. యస్. చదివేవారు ప్రిక్లినికల్ విద్యను యిప్పటివలె రెండు సంవత్సరాల కాలంగాకుండ 1½ సంవత్సరంలోను 3 యేండ్లు క్లినికల్ విద్యను ఒక సంవత్సరం ...

కొత్తగూడెంలో రాజేన్ బాబు విగ్రహ ప్రతిష్ఠాపన

ముక్తాయింపు:

మాస్కో సోదా స్నానాలు వియన్నా కోతి సరాలు

ఐతే భాయ్‌జీ, మీరు నూటయేభై యేళ్ళపాటు జీవించాలని నిర్ణయించుకున్నారన్నమాట" అంటూ నా మిత్రుడు—, సోడా త్రాగుతూవున్న నన్ను ప్రశ్నించాడు.

ఉన్నట్టువుండి హఠాత్తుగా నన్నాయన అలా ప్రశ్నించేసరికి ఆయోమయంగా చూచాను.

ఆయన వివరంగా చెప్పాడు:

"ఏమీ లేదు లెండి — మొన్న పత్రికలో వచ్చింది — రక్తనాళాలు నీరసించిపోకుండా చేసి 150 ఏళ్ళపాటు జీవితాన్ని పొడిగించగలశక్తి సోడాలో వున్నదని సోవియట్ ...

అంటే, మనిషి కోతినుంచి వచ్చినవాడేనన్న నమ్మకం కలిగించో లేదోగాని—, ఆయన రాజకరకాల కోతులను దేశదేశాలనుంచీ తెప్పించి యీను—ముఖ్యంగా ఛింప బియ్యన్నా పరిశోధనాలయానికి తెప్పిస్తూ వుండేవాడు. పరిశోధనలు చేస్తూవుండేవాడు.

మాంసం మాంసంవల్ల వృద్ధిపొందుతుందని ఆయుర్వేదం చాటుతుంది. ...

వల్ల అనుమానించే స్థితిలో పడ్డాడు. ఆయన నమ్మకాలు కొత్త సరోనాయి. మానవులకు కోతినరాల చికిత్సలో పునర్యౌవనం యెంత శీఘ్రంగా లభిస్తుందో అది అంతకన్నా రెండింతలు వడిగా అంతరిస్తూ వున్నదని ఆయన గ్రహించాడు. ...

ముసలితనాన్ని మానవుడికి దూరంగా అట్టే పెట్టవలెనని ప్రయత్నించిన ఆ ఘనవైద్యుడు మూడేళ్ళ క్రితమే కాలం చేశాడు.

* * *

ఆ తరువాత సె- సోనియట్ పారీసు శాఖలో ఒక ప్రధానోద్యోగిగావున్న డాక్టర్ వరనాఫ్ సోదరుడేవచ్చి యీ "కోతినరాల" చికిత్స చేయించుకున్నాడు.

చికిత్స పొందిన నాలుగేండ్ల తరువాత తీసిన ఫోటోలో చికిత్సకు ముందు తీసిన ఫోటో పోల్చిచూస్తే శస్త్రచికిత్స తరువాత తీసిన ఫోటో అంతకు ముందు పదియేళ్ళ క్రితం తీసినదిగా కనుపించింది. అంటే అరవైయేళ్ళ వాడు చికిత్సతో యేభైయేళ్ళ వాడిలా అయినాడన్నమాట.

* * *

ఐతే మళ్ళీ రెండవ ప్రపంచ యుద్ధం రావటంతో యూరప్ అంతా మారిపోయింది. డాక్టర్ వరనాఫ్ వియన్నావదిలి దక్షిణ ఫ్రాన్సు పల్లెలలో తలదాచుకోవలసి వచ్చింది. ఐనా ఆయన పరిశోధనలు మాత్రం మానలేదు.

మహాకార్యాలకు పూనుకున్నవాళ్లు సాధారణంగా సత్యాన్ని ప్రకటించడానికి జంకరు.

ఒపనులతో వృద్ధాప్యాన్ని పారద్రోల యత్నించారు. మాలవియాపండితునిలో కొంతకాలం వరకూ కొద్దిమార్పు కనుపించింది కాని ఆ తరువాత సాధారణ సమాజపరిస్థితులలోనే దేహయాత్ర కడముట్టింది.

మాలవియాజీ చికిత్స పొందుతూవున్న రోజులలోనే—అటు రహస్యం ప్రకటితం ప్రముఖ్ణి యిటు మహాత్ముణ్ణీ—దేశం కోసం, మానవకోటికోసం కాయకల్ప చికిత్స పొందవలెనని అనేకమంది ప్రార్థించబడ్డారు.

అమహావేదాంతులు యిద్దరూ చిరుమందహాసంతో సమాధానం చెప్పారు. "మనం యెంతవరకు వుండవలెనని ఆ భగవంతుని యిచ్ఛయో అంతవరకూ జీవించేవుంటాము. ఆపరిమితిలోమనం సాధించగలిగేదైనా వుంటే దానికి యత్నమే ప్రయత్నించడమే మన విధి" అన్నారు.

ఈనాడు సోవియట్ 'సైంటిస్టులు' స్టాలిన్ను పునర్యౌవనం పొందడానికి అవకాశంవున్నదని ప్రోత్సహిస్తున్నట్లు విన్నాం.

అసలు సమస్యలు ఇంకా అపరిష్కృతంగానే వున్నవి

జినీవా సంభాషణలపై బొంబయిలో శ్రీ గోపాలస్వామి అయ్యంగారి ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 12: "కాశ్మీరు సంభాషణల చరిత్రలో మొదటిసారి భారత పాకిస్తాన్ రాయబారవర్గాల నాయకులు సమితి ప్రతినిధి లేకుండా సమావేశమై ఉభయపక్షాలకూ అంగీకారమైన తీర్మానాలను చేయ ప్రయత్నించారు" అని నేడు జనీవానుండి బొంబాయివచ్చిన భారత ప్రభుత్వ రక్షణశాఖమంత్రి, జనవా సంభాషణలకు భారత రాయబార వర్గ ...

వివరములను ప్రజలకు తెలియజేయడమవుతుంది.

బొంబాయి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ భవ్నాని, హోంశాఖ కార్యదర్శి సోక్షీ, బొంబాయిప్రాంత సేనాపతి బ్రిగేడియర్ ద్వ్యేవే, ఇంకా చాలామంది మిత్రులు విమానాశ్రయంలో శ్రీగోపాలస్వామిగారికి స్వాగతం చెప్పారు.

దేశ ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ కార్యవర్గ పరిశీలన

ఇండోరు, సెప్టెంబరు 13: కాంగ్రెస్ కార్యవర్గం నేటి ఉదయం ఒక మూడు గంటలపాటు సమావేశమై దేశంలోని ఆర్థిక స్థితిగతులను గూర్చి చర్చించింది.

ప్లానింగు మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్లానింగు కమిషన్ వారు సాగిస్తున్న పనినిగూర్చి సభ్యులకు వివరించి చెప్పారు.

షేక్ అబ్దుల్లా ఉద్ఘాటన

[1 వ పేజీ తరువాయి]

నిరాకరించారు. గత 5 సంవత్సరాల నుండి కాశ్మీరు ...పోరాడుతున్నది. పాకిస్తాను ముస్లిమ్ మతావేశాన్ని, భారతదేశంలో కొంతమంది హిందువుల మతావేశాన్ని ప్రతిఘటించి పోరాడుతున్నది. మహోన్నతి పరమ ఆశయమైన హిందూ ముస్లిమ్ సఖ్యతకు కాశ్మీరు కృషిచేస్తున్నది. గత కొలది సంవత్సరాల్లో, అతి విషమ సమయాల్లోనూ కాశ్మీరీ ముస్లిములు హిందువులను రక్షించడానికి తమ ప్రాణాలను అర్పణచేసిన సందర్భాలు ఎన్నో వున్నాయి. మతావేశపూరిత ప్రచారంవల్ల భారత ప్రజలు మోసపోకూడదు. ...

కాంగ్రెస్ అధ్యక్షుని ఉద్బోధ

(1-వ పేజీ తరువాయి)

పొల్లాని, ... పొందవచ్చు. ప్రజలే, పొలాల్లో పనిచేసే కర్షకులే, ఫాక్టరీలలో పనిచేసే కార్మికులే, కాంగ్రెస్ బలమునకు మూలకందము. కాంగ్రెస్ శాసన సభ్యులు తమ నియోజక వర్గాల్లో పనిచేసి కాంగ్రెస్ బలమును వృద్ధి చేయాలి. ...

నెహ్రూ సమీక్ష

(1 వ పేజీ తరువాయి)

...

హైదరాబాదులో నల్లమందుపై నిషేధం

తక్షణం అమలు

హైదరాబాదు, సెప్టెంబరు 12: చేతి నల్లమందు తయారీ, దగ్గర పెట్టుకొని యుండడం, పొగత్రాగడం వగైరాలను హైదరాబాదు రాజప్రముఖ్ సంపూర్ణంగా నిషేధించినట్లు నేటి రాత్రి వెలువడిన రివిన్యూశాఖ ప్రకటన ఒకటి తెలుపుతున్నది.

ఈ నిషేధం తక్షణం అమలులోకి వస్తుంది.

పోస్టు టెలిగ్రాఫు పని వారల వార్షిక మహాసభ

పోస్టు టెలిగ్రాఫు మదరాసు రైను సాఖ బ్రాంచి వార్షిక మహాసభ రేపు 14 వ తేదీ సా 4 గం. నెం 1 (ఏ) హారింగ్టను రోడ్డులో శ్రీ ఏ. యస్. రాజన్ అధ్యక్షతను జరుగుతుంది. శ్రీయుతులు ఏ. పి. తులసిరామ్ గోవింద నాయర్, పరిపూర్ణం, మేజరు జనరలు సి. వి. రాజన్ పోస్టుమాస్టరు జనరలు మొదలగువారు ఉపన్యసిస్తారు.


ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ సెప్టెంబరునెల 14-వ తేదీ, ఆదివారము



దక్షిణాఫ్రికాలో మలాన్ జాతివివక్షణ కిరాత శాసనాలను ఎదుర్కొంటున్న మహిళా సత్యాగ్రహదళాలు — ట్రాన్సువాల్ రంగం.

కథానిక

కాంతా కనకాలు

శ్రీ కొక్కొండ వాసు భాస్కరరావు

...మబ్బు తెరలను తొలగించి, దొంగతనంగా, తొంగిచూస్తున్న చంద్రుడు ముగ్ధుని నవ్వులు చిలకరించే సమయంలో

"తిమలపాకుల చిలుకలు కావాలంటే చెప్పవట్టునని నోరు తెరవండీ" అంది రుక్మిణి.

"చేతికందిస్తే శృంగారానికి లోపమని గాబోలు" అన్నాడు సీతాపతి.

"అదంతా దొరగారి కనవసరం. ఫలం దక్కాలంటే కిరం చెయ్యాడు!"...వొరకంటవూచింది రుక్మిణి.

"రాణిగారి హుకుం తప్పుతుందా మరి!"...నోరు తెరిచేశాడు సీతాపతి ఆట్టే అల్లరి పెట్టకుండా.

...

భర్త భార్యను ఆజ్ఞాపించినపుడు గృహిణి పతివ్రతగనుక అయినట్లయితే చేతికి అందించాలిగాని నోరు తెరవవ్వా అంటూ అమ్మవారిలా ...

...

సీరియల్:

1984

పందొమ్మిదివందలఎనభైనాలుగు

జార్జి ఆర్వెల్

అనువాదం: శ్రీ జి. సాంబశివరావు

7

ఇంటలో భోజనాలకు వేళ అయింది. ఒకొక్కరే పల్లె క్యూలో నిలబడుతున్నారు. క్యూ అంతా నెమ్మదిగా ముందుకు కదులుతున్నది. భోజనశాల అంతా జనం చేత సమృద్ధమై, హావాగోలగానూ వుంది. వంటమనిషి ముందు వున్న బలవిగ్గా వున్న కొప్పెంలోంచి మందపక్వాన్న ద్రవం పాగలు క్రక్కుకుంటూ ఏదో ఒక విచిత్రమైన లోహపు కంపుకొట్టుకుంటూ వస్తున్నది. అవతలకలవళి కొంటున్న విజయపానకం విసురుతున్న వాసనలు ఈ వాసనతో పోటీపడి, ఒకదానితో ఒకటి అహామహమి కలుపుకుంటున్నట్లు కన్పిస్తున్నది. భోజనశాలకు ఆనుగా ఒక చిన్న బారు ఏర్పాటు చేశారు. అచ్చట ఈపానకం పదిసెంట్లు పెడితే, ఒక మరకమో కుంచమో అంతవస్తుంది.

"నీ కోసమే ఎదురు చూస్తున్నా" ...

ఉల్లాసాన్ని మనస్సుకు కల్పించే కాగ్రేమేషిలో సైమ్ముశబ్ద శాస్త్ర వేత్త. ...

...

"ఇదుగో! నీదగ్గర బ్లేడులు ఏమైనా వున్నాయా? ఇది అడుగడంకోసమే ఇంతసేపూ నీకోసం వెదికాను" అని సైమ్ము అన్నాడు.

...

(౭-వ పేజీ చూడుడు)



...

— సిరపాజీ —

వారఫలాలు

శ్రీ ధావిసూతల ఆంజనేయులు

సెప్టెంబరు 14–వ తేదీ మొదలు

సెప్టెంబరు 20 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి 16 వరకు బుధునితో (సింహం) 16 నుండి శుక్ర శనులతో (కన్య) కుజుడు (వృశ్చికం) గురువు (మేషం) రాహువు (మకరం) చంద్రుడు (కటక, సింహ, కన్యల్లో.)

రాశ్యంతర గ్రహయోగములు

14 రవి గురు (నవపంచమం) 19 బుధ రాహు 20 శుక్రగురు (షడష్టకం) 20 బుధ రాహు (నవపంచమం 10 బుధ శుక్ర శని రవి చంద్ర (పంచగ్రహ) కూటమి.

మార్కెటు మార్పులు

ముఖ్య గ్రహయోగములు అన్ని మార్కెట్టులనూ యిదమైపూర్తిగా ప్రభావితం కలిగియున్నవి. వెండి బంగారములూ శాటాలూ ఆముదములూ మొదలగు స్పెక్యులేషన్‌తో కూడిన మార్కెట్టులలో ఊపు ఎక్కువ. వారాంతానికి వెండి ఎక్కువగా తగ్గేసూచనలున్నవి.

జ్యోతిష విశేషములు

లగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్వని, భరణి, కృత్తిక 1–వ పాదం)

...

కాంతా కనకాలు

(5–వ పేజీ తరువాయి)

కున్నంతమాత్రాన మనకు వొరిగి పోయిందేముంది? ఆ పాటి అయిదెకరాలు మనకు లేకపోయాయా? ముసుగులో గుద్దులాటతో ఏం ప్రయోజనం చెప్పు?" బుజ్జగిస్తూ సీతాపతి అడిగేడు.

"ఆయన సంతో షంతో యిస్తానన్నదే గాదండీ ఆ అయిదెకరాలూ? అక్కడికిచ్చిన ట్లే నాకూ యిస్తానన్నారు."

"అక్కయ్య ఎక్కువేమిటి? నా లెక్కువేమిటి? అసలు నీకు యీ జంఝాటం అంతా!"

అంగీకార సూచకంగా రుక్మిణి మౌనాన్ని వహించింది.

"అంతా నీ పిచ్చి గాకపోతే అందులో నీ లెక్కువలిన మేముంది చెప్పు రుక్మిణీ. మనలో మనమాట నలుగురూ ఏమంటారు చెప్పు రుక్మిణి బంగారం బొమ్మ గాబట్టి కట్నం కానుకలు అక్కర్లేకుండా కళ్ళు కద్దుకొని ఎగరేసుకుపోయారు. వాళ్ళక్కయ్యలో ఏదో లోపముంది గాబట్టే ఆయన కొడికి అయిదెకరాలూ చెవులు మెలేసి, గూబలు పేలేసి వసూలు చేసిన తర్వాతగాని పెళ్ళి చేసుకున్నాడు గాదు అంటారు. అలాంటిది మీ అక్కయ్యగోల పెట్టకుండాపోయి మన్యం నీ కెక్కువైందిమిటో బాధ!"

"ఎక్కువ తక్కువల గురించి కాదండి యీ అవస్థ అంతా. ఆయన ముద్దుముద్దుగా అయిదెకరాలిస్తానంటే

...

అయిదారు వేలు అంటగట్టి కూతురిని కట్టబెడతాడు తండ్రి. డబ్బుగీడబ్బా మోహంకంటే లోకుల నాలికలవాడి వి అవహూతురిలిం డ్రినైనా మెడలు వంచి ఎంతకట్నమైనా సరే వూ అనిపిస్తుంది. అందరిలాగే మీనాన్నను. అంతవరకు ఎందుకు నీకు మీనాన్న కంటే మీనాన్న పిచ్చాంటే ఎలాయి పమో అలాగే మీనాన్నకుగూడా నీ కంటే కనపిచ్చంటే ఎక్కువ ప్రేమ అని ఎందుకు తెలుసుకోవూ నువ్వు?... సరే పెద్దరింగించడకున్నా నీదానినీదే. నాదారిదాదే, అన్నట్లు అసలసంగతి మరచిపోయాను. ఇంతకీ మనం తెచ్చిన చీర తమకు బాగుందా?"

"ఓ చాలా ఫస్టుగా వుంది. బాగుంది."

"నాకంటేగూడా బాగుందా చీర?"

...

"ఓహో. మరి మీరు మీ మేష్టారు చెప్పినవన్నీ అక్షరాలా అనులుగో పెట్టేసిన సత్తైన గురుభక్తి గల్గిన శిష్యులు గదూ?"

...

దాచడమేమిటి అంటారేమిటి? అర్థం లేకుండా" అంది రుక్మిణి మొగుడు దాచమని యిచ్చిన తాళంచెవి తీసుకుంటూ.

సీతాపతి నవ్వి వూరుకున్నాడు.

అదేం విచిత్ర మోగాని మనం హాస్యాని కన్నమాటలు అప్పుడప్పుడు అక్షరాలా నిజమై కొంపల్లే పెస్తాయి. అర్ధరాత్రి ఏదో చప్పుడైతే లేచి కూర్చుంది రుక్మిణి. యిల్లంతా చీకటిగా వుంది. దీపం ఆరిపోయిందేమిటూ అని ఆశ్చర్యపడుతూ పక్కనేవున్న అగ్గిపెట్టె వెలిగించింది. దీపం వెలిగించీ వెలిగించగానే రుక్మిణి బీరువా సరిగ్గా వుందోలేదో చూసింది. బీరువా తలుపులు తెరచివున్నాయి. రుక్మిణి వెంటనే సీతాపతిని లేపి బీరువాను చూపింది. సీతాపతి తడబడే కాళ్ళతో బీరువాలో డబ్బుందోలేదో చూశాడు. ఏముంది? పంచెకంచాలు, చెంబులు, గ్లాసులు నరసింహం యిచ్చిన డబ్బు అంతా ఖాళీ. సీతాపతి మొహంలో కత్తిపెట్టుకు నెత్తుటిచుక్కలేదు. నెత్తిమీద చేతులు పెట్టుకొని నిలువునా కూలిపోయ్యాడు అతడు పాపం. పరిపరివిధాల పోయిందతని మనసు.

"రుక్మిణీ ఏమిటి చెయ్యడం.

...

పందొమ్మిదివందల ఎనభైనాలుగు

(5–వ పేజీ తరువాయి)

కం ముగ్గును, మిగో చేత్తో ఆ అన్నం పళ్లాన్ని పుచ్చుకొని ఇద్దరూ ముందుకు బల్లదగ్గరకు కదిలిపోయారు. పోలు అప్పటికే క్రిక్కిరిసివుంది. జనాన్ని త్రోసుకుంటూ పీరు ముందు కదిలిపోవలసినంతటిస్థితి ఏర్పడింది. తీరా బల్లదగ్గరకు చేరి, ఆ పళ్లాలను, ఆ మగ్గలను దానిమీద పెట్టుకు నేసరికి, అంతకు ముందే ఎవరో ఆ బల్లమీద భోజనం చేసిపోయారుగావున్ను, ఇంత అన్న ద్రవం దానినిండా అలుక్కుపోయివుంది.

దానికి ఒకవిధమైన పసుపుపచ్చని రంగు ఏర్పడి, ఎవరో డోకినట్లుగా కన్పిస్తున్నది. విన్‌స్టన్ పాపికం ముగ్గును పైకి ఎత్తి, వరాలబలం పరిమాయుకొని,

...

"స్వాతంత్ర్యమే బానిసత్వం" అన్న నినాదాన్ని తీసుకుందాం. అసలు మనం స్వాతంత్ర్యం అన్న అర్థాన్నే రద్దుచేస్తున్నప్పుడు, ఇంకా స్వాతంత్ర్యం ఎక్కడ? స్వాతంత్ర్య మే బానిసత్వమెక్కడ? ఇవేవీ ఇప్పుడు అర్థంకావు. భాష పరసరంఅంతా అంత ఇది మారిపోతుంది. ఇక ఆలోచనల సంగతి వేరేచెప్పాలా! నిజం చెప్పమంటావా? అసలు అప్పుడు ఆలోచనే వుండదు. అప్పుడు భావమే వుండదు. అంటే యిప్పుడు మనం అర్థం చేసుకుంటున్న విధంగా నసుకో. శాస్త్రీయం అంటేనే ఆలోచించ నక్కరలేక పోవడం. శాస్త్రీయం అంటే నష్ట చేతనం; జడం."

చౌకడిపోల ఏర్పాటులో కాలవిలంబన

గుడివాడతాలూకా కాంగ్రెస్ అడ్‌హాక్ సంఘ తీర్మానాలు

గుడివాడ, సెప్టెంబరు 8: గ్రామాలలో చౌకడిపోలు ఏర్పాటుచేయడంలో జరుగుతున్న కాలవిలంబన ప్రభుత్వవ్యతిరేక ప్రచారానికి దోహదమిస్తున్నదనీ, ప్రభుత్వం తగుదన్న తీసికొని డిపోలు వెంటనే ఏర్పాటుచేయాలనీ ఈ తాలూకా కాంగ్రెసు అడ్‌హాక్ సంఘంవారు మొన్న సమావేశమై తీర్మానించారు. ఎన్. వి. ఎస్. ప్రసాదరావుగారు అధ్యక్షతవహించారు. ఈ తాలూకాలో ఎక్కడెక్కడ డిపోలు అవసరమో తాము ఇదివరకే సూచించినట్లు తీర్మానంలో పేర్కొన్నారు. రైతులకు మంజూరుచేసిన బోనస్ కూడా వెంటనే వారికి అందునట్లు చేయాలని ఒక తీర్మానం చేశారు. అంధ్రరాష్ట్ర ఐక్యమైనవారణ సంఘం కార్యదర్శికి దివ్యా, సైనా మొదలగు దేశాలనుంచి వస్తున్నట్లు ప్రకటింపబడుతున్న సహాయం, దేశంలో కమ్యూనిస్టుపార్టీ ప్రాబల్యానికి తోడ్పడుతున్నందున, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యతీసుకోవాలని మరో తీర్మానం చేశారు. గుడివాడ మునిసిపల్ ఎన్నికలలో పాల్గొంటున్న పురజన సంఘం కమ్యూనిస్టులూ వారి సానుభూతిపరులతో కూడినట్టిదనీ, కనుక పౌరుల స్వతంత్రులుగా పోటీ చేస్తున్నవారిలో యోగ్యులైన వారికి ఓట్లు ఇచ్చి పట్టణాభివృద్ధికి తోడ్పడాలనీ మరొక తీర్మానం చేశారు.

శ్రీకాకుళంజిల్లా ఆహార పరిస్థితి

మంత్రులవద్దకు రాయబారం

మదరాసు, సెప్టెంబరు 12: శ్రీకాకుళంజిల్లా పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజగోపాలరావు గౌతులచ్చన్నగార్లు ఇవాళ ఉదయం సెక్రటేరియట్ వద్ద ముఖ్యమంత్రిని ఆహార మంత్రిని కలుసుకొని శ్రీకాకుళము జిల్లాలలో పంటలు నష్టమైనవని తెలియజేశారు.

వీరు యిరువురు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ యస్. రంగారెడ్డిని కలుసుకొని వంశధార ప్రాజక్టు పరిశీలన సిబ్బందిని తొలగించినందుకు ఆక్షేపణ తెలిపారు.

ప్రాజక్టు ప్రాథమిక పరిశీలన ముగిసిందని, ఆ ప్రాథమిక నివేదికను ప్రభుత్వం పరిశీలించు చున్నదని అందువలన సిబ్బందిని ఉపసంహరించుట జరిగింది. కాని మరొక కారణంవల్ల కాదని మంత్రిగారు సమాధానం ఇచ్చినట్లు తెలుస్తున్నది.

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ రంగారెడ్డిగారు

మదరాసు, సెప్టెంబరు 11: పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ యస్. రంగారెడ్డిగారు 19 తేదీన నెల్లూరుజిల్లా 20వ తేదీకి ముంపు ప్రాజక్టు నిర్మాణ స్థలమును పరిశీలిస్తారు. 21 తేదీన కలువచేరు ప్రారంభోత్సవం జరుపుతారు. 22 తేదీన పుట్టిగ వంతెన, కల్లూడి వంతెనలకు పునాది వేసి 24 తేదీకి మదరాసుకు తిరిగి వస్తారు.

కోటముందు సత్యాగ్రహం

మద్రాసు, సెప్టెంబరు 12: డా॥ కపిలవాయి సీతారామరావుగారు ఆంధ్రరాష్ట్ర నిర్మాణసందర్భంలో కోటఎదుట పగ్గకాలలో ఆరోగ్యం నిరశనవ్రతం కొనసాగిస్తున్నారు. వీరు మొదట వ్యాసపీఠంపై నగవద్గీత, ప్రక్కన రాట్నం పెట్టుకొని, కొంతకాలమది, కొంతకాల మది కాలక్షేపం చేస్తున్నారు. నిమ్మకాయరసంకి మంచినీళ్లు, అప్పుడప్పుడు పుచ్చుకుంటున్నారు. మనిషి కొంత తగ్గాడుగాని ఉత్సాహంగానే ఉన్నారు. రఘుపాత్రుల్యం వీరు నిరశనవ్రతాన్ని విరమిస్తారు. ఈవిస్తానే ఎ. ఎస్. ఎ. లో పనిచేసిన లతీఫ్ గారు నిరశనవ్రతం చేయవస్తున్నారని స్వామి సీతారాం గారు తెలియచేశారు. జనరల్ ఆసుపత్రిలో చేర్పబడ్డ సత్యాగ్రహి కటికల రామస్వామిగారిని నిన్న ఆసుపత్రినుంచి విడుదలచేశారు.

ప్రకృతివైద్యులు సుంకేన శ్రీరామరాజుగారు సత్యాగ్రహంలను రోజూ చూచిపోతున్నారు.

పాకిస్తానులో విచ్ఛిన్న శక్తులు

గవర్నర్ జనరల్ హెచ్చరిక

కరాచి, సెప్టెంబరు 11: దేశంలో ఐకమత్యాన్ని భగ్నంచేసే విధంగా కొని విచ్ఛిన్న శక్తులు తలఎత్తుతున్నాయి. వాటి ఆటలు సాగనివ్వం. అని పాకిస్తాన్ గవర్నరు జనరల్ గులాం మహమ్మద్ [illegible] హెచ్చరించారు.

ఎక్కడ మూర్చినా, ఏ నిర్వచనమైనా [illegible] రాష్ట్రం, రాకపోవడం [illegible] లలో వారు ప్రసక్తిలేదు. [illegible] [illegible]

[illegible] మంత్రి నవాబ్ [illegible]

ప్రజా-సోషలిస్టు పార్టీల సమ్మేళనం

వై. ఆదినారాయణరెడ్డిగారి సూచన

కడప, సెప్టెంబరు 10: కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ, సోషలిస్టుపార్టీల సమ్మేళనాన్ని ప్రజాస్వామ్య వాదులెల్లరూ హర్షిస్తారనీ, అయితే మద్రాసు రాష్ట్రంలో ఈ సమ్మేళనం ఒక వింత విపరీత పరిస్థితిని ఏర్పరిచిందనీ శాసనసభకు ప్రజాపార్టీతరఫున ఎన్నికైన వై. ఆదినారాయణరెడ్డిగారు ప్రకటిస్తున్నారు. ఈ సమ్మేళనంవల్ల యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ పరిస్థితి ఏమీ మారదని ప్రకాశంపంతులు గారు, విశ్వనాథంగార్లు ప్రకటించారు. ఇందులోని సామంజస్యం ఏమిటో బోధపడడంలేదు. సోషలిస్టులు, ప్రజాపార్టీవారు శాసనసభ వెలుపల ఏకపార్టీగా వుంటూంటే, శాసనసభలో ఆ పార్టీ సభ్యులు రెండుముఠాలుగా ఎట్లావుంటారు? శాసనసభ వెలుపల సోషలిస్టులు, ప్రజాపార్టీ కలిసిన ఏకపార్టీ కాంగ్రెసున్నూ, కమ్యూనిస్టు పార్టీనీ ఎదుర్కొంటుంది. శాసనసభలో ఈ పార్టీకి చెందిన ఒక ముఠా కాంగ్రెసునుమాత్రం ఎదుర్కొంటూ కమ్యూనిస్టులతో జతగా వుంటుంది. కనుక ఇప్పటి కె. ఎం. పి. సభ్యులను రెండేమార్గాలున్నాయి సోషలిస్టులు తాము ఏకమయాక వారినికూడా యు. డి. ఎఫ్. లోకి తీసుకురావాలి. లేదా తాము యు. డి. ఎఫ్. ను వదిలి సోషలిస్టులతోపాటు ఏకపార్టీ పేరుతో వేరేనుతాగా వుండాలి. కొత్తపార్టీ ఏర్పడేముందు రెండుపార్టీలనూ రద్దుచేసి, కొత్తపార్టీలో చేరడమో మానడమో నిశ్చయించుకొనే అవకాశం సభ్యులకుయివ్వడం సముచితం అని వారు ఆ ప్రకటనలో తెలిపారు.

మంగాపురంలో ట్రెయినింగు స్కూలు

నాదముని రెడ్డిగారిచే ప్రారంభోత్సవం

తిరుపతి, సెప్టెంబరు 10: మంగాపురంలో స్థాపించిన ప్రభుత్వ సెకండరీ, హయ్యర్ గ్రేడుల ట్రెయినింగు స్కూలును నిన్న ఆర్. నాదమునిరెడ్డి (ఎం. ఎల్. సి.) గారు ప్రారంభోత్సవం జరిపారు. చిత్తూరు జిల్లా కలెక్టరు సి. రామచంద్రన్ అధ్యక్షతవహించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆర్. వరసింహులు నాయుడుగారు స్వాగతోపన్యాసంలో ఈ స్కూలు ఏర్పాటునుగురించి తెలిపి, ఉపాధ్యాయులు జీతాలవిషయమై అసంతృప్తి వదలిపెట్టి తమవృత్తి ఎంత గౌరవార్హమైనదో గమనించి విద్యార్థులకు బాగా బోధించాలన్నారు. నాదమునిరెడ్డిగారు ఈ స్కూలు స్థాపనలో కలెక్టరు, డి. ఇ. ఓ. చూపిన శ్రద్ధాసక్తులకు కృతజ్ఞత తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను సత్పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. కలెక్టరుగారు ఉపాధ్యాయులు గ్రామ రాజకీయాలలో జోక్యం కలిగించుకోరాదన్నారు. స్కూళ్ళ డిప్యూటి ఇన్స్పెక్టరు ఆర్. రామచంద్ర దాస్ గారి వందనాలతో కార్యక్రమం ముగిసింది. (స్వ. వి.)

రిపబ్లికన్ గెలుపు ప్రమాదకరం

ట్రూమన్ హెచ్చరిక

వాషింగ్టన్, సెప్టెంబరు 11: ఈసారి కాంగ్రెసు ఎన్నికల్లో రిపబ్లికనులు నెగ్గుతుంలో ఆ కాంగ్రెసు ఏకాంతవాసం కాంగ్రెసు అయిపోగలుగుతుందని ప్రెసిడెంటు ట్రూమన్ నేడు అమెరికనులను హెచ్చరించారు.

జనరల్ ఐజన్‌హోవర్ తన విదేశాంగవిధానాన్ని విమర్శిస్తూ అన్న మాటలకు ప్రత్యుత్తరంఇస్తూ, ఆయన, ఆయనపార్టీ కోరుతున్న పద్ధతులవల్ల ప్రపంచశాంతి ఏర్పడదనికూడా ట్రూమన్ అన్నారు. గడచిన 7 సంవత్సరాలుగా ఆశాంతి సాధన నిమిత్తం మేము గట్టిప్రయత్నంచేసి వున్నాం. అయితే రిపబ్లికనులు వాషింగ్టన్‌లో తేస్తామని చెబుతున్న మార్పువల్ల మాత్రం అది రాదు అని ఆయన అన్నారు.

అమెరికాలో నూటికి 90 పత్రికలు రిపబ్లికనులను బలపరుస్తున్నాయి. పత్రికలను వ్యాపారంగా చేసుకొని, రిపబ్లికనులు అందులో ప్రవేశించారు. ప్రజలు యీ విషయాన్ని గుర్తించాలి అని ఆయన హెచ్చరించారు.

అమెరికా విదేశాంగమంత్రి డీన్ అచిసన్ కూడా ఐసెన్‌హోవర్ విదేశాంగ నీతిని ఖండించారు. యుద్ధంగా రూర్పు ఐరోపానుగురించి ఐసెన్‌హోవర్, ఆయన స్నేహితుడు జాన్ ఫాస్టర్ డల్లెస్ ప్రచురిస్తున్న విధానం పరిస్థితి మరీక్లిష్టంచేసి, అఘాతికి కొంపముంచుతుంది అని ఆయన స్పష్టంచేసారు.

[illegible] మాత్రమే నారు. కొత్తగా నేని, పాకిస్తాన్, పాకిస్తాన్ కావలె ఉయన లిఖ ఉపన్యాసంలో చెప్పారు.

ఇతేకార్యక్రమం జన్మా సమాధివద్ద ప్రార్థనలు జరిగాయి. వీటిల్లో గవర్నరు జనరలు, ప్రధాని నజీముద్దీన్, [illegible] [illegible] రాయబారులు, ఇంకా [illegible] [illegible] ప్రార్థనలు జరిగినప్పు [illegible] కరాచీకి వారైలు వచ్చాయి.

కాంగ్రెసుపట్ల తెలంగాణా మొగ్గు: ఉపఎన్నికలలో ప్రత్యక్ష నిదర్శనం

హైదరాబాదు, సెప్టెంబరు 11: హైదరాబాదు శాసనసభకు తెలంగాణాయందు ఇటీవలజరిగిన ఉపఎన్నికల వోటింగును జాగ్రత్తగా పరిశీలిస్తే వోటర్లు కాంగ్రెసువైపు బాగా మొగ్గినట్లు రుజువవుతున్నది.

ఇవే నియోజకవర్గాలలో సాధారణ ఎన్నికలందు పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంటుకు నూటికి 59 చొప్పునా, కాంగ్రెసుకు నూటికి 17 చొప్పునా వోట్లు పడ్డాయి. మిగిలినవి వివిధ స్వతంత్రులకూ, సోషలిస్టులకూ పోయాయి. ఈ ఉపఎన్నికలలో కథ అడ్డంతిరిగింది. కాంగ్రెసుకూ, ఫ్రంటుకూ ఇంచుమించు సమానంగా వోట్లువచ్చాయి. కాంగ్రెసుకు నూటికి 49 చొప్పున వోట్లు పడితే, ఫ్రంటుకు నూటికి 51 చొ॥న మాత్రమే పడ్డాయి. ఈ ఉపఎన్నికలలో పోలింగుకూడా చాలాతక్కువే. సాధారణ ఎన్నికలలో నూటికి 79 వోట్లు చొప్పున పడితే, ఇప్పుడు నూటికి దగ్గరదగ్గర 50 వోట్లు మాత్రమే పడ్డాయి. కాంగ్రెసు, ఫ్రంటు అభ్యర్థులతోపాటు సోషలిస్టుకూడా పోటీ చేసిన ఒక్క భువనగిరిలో తప్పితే తక్కిన అన్నిచోట్లా కాంగ్రెసు, ఫ్రంటులకు ద్వంద్వపోటీ జరిగింది. ఈ ఉపఎన్నికలలో 1,44,805 వోటర్లు పోలింగులో పాల్గొన్నారు. వీటిలో కాంగ్రెసుకు వచ్చినవి 69,934 వోట్లు; ఫ్రంటుకు వచ్చినవి 74,127 వోట్లు.

కాంగ్రెసువారిపై కమ్యూనిస్టుల ఆరోపణలు

హైదరాబాదు, సెప్టెంబరు 11: ఇటీవల తెలంగాణాలో జరిగిన ఉపఎన్నికలలో వోట్లకై కాంగ్రెసువారు పోలీసులూ జిల్లా అధికార్ల ఆసరాతో ఆక్షేపణీయమైన పద్ధతులవలంబించినట్లు కమ్యూనిస్టు నాయకులు పుచ్చలపల్లి సుందరయ్యా, బసవ పున్నయ్యా, రావి నారాయణరెడ్డిగార్లు నేటి ఉదయం పత్రికా విలేఖర్ల గోష్టిలో వెల్లడించారు. ఈసందర్భంలో కాంగ్రెసు వాలంటీర్లు, పోలీసులూ చేసిన అత్యాచారాలను వివరోవారీగా తెలుపుతూ తాము ఎలెక్షన్ కమిషనుకూ, భారత ప్రధానికీ, హైదరాబాదు ప్రభుత్వానికి విన్నపాలు పంపుకొని, వీటి విషయమై నిష్పాక్షిక విచారణ జరపమని కోరినట్లుకూడా వారు చెప్పారు. ఆ గోష్టిలో కొత్తగా ఎన్నికైన ఫ్రంటు యం. యల్. ఏలు మగ్దుం మొహియుద్దీన్, ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి గార్లు కూడ ఉన్నారు.

"ఫ్రంటు పోలింగు ఏజెంట్లనూ, కార్యకర్తలనూ అరెస్టు చేశారు. ఎన్నికల ప్రచార సభల్లోకి రౌడీగుండాలను తోలి సభలు జరగకుండా చెడగొడుతూ వచ్చారు. ఫ్రంటు కార్యకర్తలకు అన్నం నీళ్లు పెట్టి ఆశ్రయం మిచ్చిన వారినికూడ అరెస్టు చేస్తూ వచ్చారు. ఎన్నికల వేళకు సరిగా మంత్రులు పనికట్టుకొనివెళ్లి హరిజనులు వగైరాలకు ఆహార ధాన్యాలూ భూములూ పంచిపెట్టారు. పెద్ద మునగాల నియోజకవర్గంలోని సందికొండ పోలింగు బూతులో బాలెట్ పెట్టెలే గల్లంతు చేశారు. భువనగిరి నియోజకవర్గంలో ఫ్రంటు ప్రతినిధులు లేకుండానే రిటర్నింగు ఆఫీసరు బాలెట్ పెట్టెలన్నిటినీ సీళ్లు తియించారు. వోటర్ల జాబితాలో ఆయనపేరు లేదని చెప్పి, రావి నారాయణరెడ్డిగారిని ఆయన స్వగ్రామంలోనే ఓటు చేయనివ్వలేదుకారు. అదే నియోజకవర్గంనుంచే సాధారణ ఎన్నికల్లో సంస్థాన శాసన సభకు ఎన్నికైన నారాయణరెడ్డిగారికి ఓటు లేదనడం చాలా చిత్రంగా ఉన్నది. ముట్టంపల్లిలో గూండాలు అసలు మగ్దుం మొహియుద్దీనుపై విరుచుకుపడితే, పోలీసులు ఆయనపైనా మరి 40 మందిపైనా కాంగ్రెసు జండాలాగి వేశారని చార్జీ పెట్టారు. కాంగ్రెసు అభ్యర్థి జమలాపురం కేశవరావుగారిని చంపడానికి కుట్ర జరుగుతున్నట్లు వదంతున్న పేట నియోజకవర్గంలో కాంగ్రెసు వాలంటీర్లు ఫ్రంటు కార్యకర్తలనుంచి బలవంతంగా వాగ్మూలం తీసుకొన్నారు" అంటూ వారు తమ ఆరోపణలన్నిటినీ ఏకరువు పెట్టారు.

హనుమకొండలో పి. డి. యఫ్. అభ్యర్థి గెలుపు

హైదరాబాదు, సెప్టెంబరు 11: హైదరాబాదు శాసనసభకు హనుమకొండ నియోజకవర్గంనుంచి జరిగిన ఉపఎన్నికలో పి. డి. యఫ్. అభ్యర్థి యస్. రామనాథన్ గారు ఎన్నికైనారు. ఈ నియోజకవర్గంలోని వోటర్ల మొత్తం 56,962 పోలయిన వోట్లు 25,237 ఇందులో రామనాథన్ గారికి 15,023 వోట్లూ, ఆయనతో పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థి జె. కేశవరావుగారికి 10,214 వోట్లూ వచ్చాయి.

ఇప్పుడు ఉపఎన్నికలు జరిగిన 5 స్థానాలపైకి 3 ఫ్రంటుకూ, 2 కాంగ్రెసుకూ లభించాయి. కాగా, శాసనసభలో నేటి పార్టీస్థితి యిది:—కాంగ్రెసు 95, పి. డి. యఫ్. 41, సోషలిస్టులు 11, ప్రజంట్స్ అండ్ వర్కర్సు 10, షెడ్యూల్ జాతుల ఫెడరేషన్ 5, స్వతంత్రులు 13.

ఇందులో స్వతంత్రుల నుంచి 3 [illegible] ఫ్రంటునుంచి యిద్దరూ (బాపురెడ్డి [illegible], వింజామూరి [illegible]) కాంగ్రెసులో చేరిపోయినట్లున్నా, వచ్చే శాసనసభ సమావేశంలో

దేశంలో సాంఘిక విప్లవం రావలసి వుంది

హైదరాబాద్ సభలో లూయిస్ ఫిషర్ ఉద్ఘాటన

హైదరాబాదు, సెప్టెంబరు 12:– "విద్యాపేదల విషయమై దేశంలో తగినంతగా పనిజరగడంలేదు. ఇలా అయితే భారతస్వాతంత్ర్యం ప్రమాదం పాలు కాకతప్పదు" అంటూ సుప్రసిద్ధ అమెరికన్ పత్రికారచయిత లూయీసిఫర్ నేటి ఉదయం హైదరాబాదు కవులూ రచయితల సమావేశంలో ఉద్ఘాటించారు.

గ్రామసీమల్లో సేవ చేయుటకు యువతీ యువకులను తర్ఫీదుచేయగలిగేటట్లు విద్యావిధానంలో మార్పులు రావాలని ఆయన అన్నారు. ఈ విషయంలో గాంధీజీ సిద్ధాంతద్రష్టలూ రచయితలూ, ఉపాధ్యాయులూ విద్యార్థుల పైన ప్రత్యేకబాధ్యత ఉన్నదని చెప్పారు.

"స్వాతంత్ర్యమైతే వచ్చిందిగాని దేశంలోని పరిస్థితులేమీ మారనందుకు భారతమిత్రుడనైన నాకు చాలా విచారంగా ఉన్నది. భారతప్రజల జీవిత విధానాల్లో ఎంతో సాంఘిక విప్లవం వచ్చియుండవలసింది. దేశంలో ఇప్పుడు సాంఘిక అంధత్వం చాలా అలముకొనియున్నది. ఏ రోమా పట్టణాల్లో హాయిగా కాలుమీదకాలు వేసుకొని కూర్చొనివుంటారు. పల్లెపట్టుల్లోని ప్రజలకేసి కన్నెత్తిఅయినా చూడరు. దేశానికి స్వాతంత్ర్యంవచ్చి వారినేమి ఉద్ధరించినట్లు? కరువు కాటకాలూ, రోగాలూ, రుజినాలూ వారినెప్పటిలాగానే పీకిస్తున్నాయి. కష్టమరణాలు తగ్గలేదు. వారి కష్టాలను బహుశులుమాస్తే కడుపు తరుక్కుపోతుంది, సాంఘికసేవ అంటే పట్టణాల్లోని సుఖభోగాలను వదలిపెట్టి పల్లెలకు వెళ్లి పల్లీయుల జీవితాలను బాగుపరచడానికి చేసే సేవయే నిజమైన సాంఘిక సేవ. ఇందుకు ప్రభుత్వ సహాయం కావాలనడంలో అర్థం లేదు. దేశంలో బోలెడంతమంది మేధావులు నిరుద్యోగంగా ఉన్నారు. వారు అలా ఉండవలసిన పనేమిటి? గ్రామాల్లో చేయవలసిన పని ఎంతో ఉండగా ఇంతమందికి పనిలేని కర్మమేమిటి? ఈ నిరుద్యోగం మూలాన వచ్చిందేకదా ఈ ముల్కీ–నాన్‌ముల్కీ ఆందోళన? ఎందుకు వచ్చిన రభస ఇది? నిరుద్యోగంగా ఉన్న విద్యావంతులైన యువకులు పట్టణాలనుంచి పీకం ఎత్తివేసి పల్లెలకు వెళ్లి కొంత భూమి కొనుక్కొని అక్కడే స్థిరవాస మేర్పరచుకొని సహకార కృషులు బోలెడన్ని పెట్టుకొని కావలసినంత ఉద్యోగం చేయవచ్చు. ప్రజల శ్రేయస్సుకు తోడుపడవచ్చు," అని లూయీఫిషర్ ఉద్బోధించారు.

పాశ్చాత్యరాజ్యాంగాల కృషి మూలంగా బహుశా మూడవ ప్రపంచ యుద్ధం రాక పోవచ్చుననీ, అయినా ప్రపంచ యుద్ధం లేదు. దేశంలో అంతరంగిక శాంతిలేదు అనీ, భారతీయుల సమస్యలు పరిష్కారం కానిదే ప్రపంచశాంతికల్లయనీ ఆయన ప్రాసంగికంగా చెప్పారు,

సమితి ఉద్యోగుల మద్య వ్యాపారం

సమితి కార్యస్థానము న్యూయార్క్, సెప్టెంబరు 11: సమితి అధికారులకు గల స్వేచ్ఛ ననుసరించి అమెరికన్ పన్ను లేకుండా కొన్న మద్యమును సమితి అధికారులు తిరిగి అమ్ముకొన్న సందర్భం ఒక్కటిగూడా తనవు కనిపించలేదని సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ నేడు పత్రికా ప్రతినిధుల సభలో అన్నారు. సమితి చిన్నతాధికారులు పన్ను లేకుండా కొన్న మద్యం అమ్ముకొంటున్నారనే ఆరోపణను యిటీవల అమెరికన్ మద్య వర్తకులు చేశారు. ఈ ఆరోపణ విషయమై ప్రస్తావిస్తూ ఈ సౌకర్యంవల్ల 45 మంది అధికారులు మాత్రమే లాభ పడుతున్నారని, అధికార సంబంధమైన విందులకు మాత్రమే ఈ సౌకర్యం వర్తిస్తుందని ట్రిగ్వీలీ అన్నారు. ఏ అధికారి అయిన మోసం చేసినట్లు తెలిస్తే అతనిపైన కఠినచర్య తీసుకొంటారని సమితి కార్యదర్శి తెలిపారు.

వారు ట్రెజరీ బెంచీలలో కూర్చుంటారనీ ఇవాళ కాంగ్రెసువారు వెల్లడించారు. అప్పుడు శాసనసభలో కాంగ్రెసువారు 100 మంది, ఫ్రంటువారు 39 మంది, స్వతంత్రులు 10 మంది ఉంటారు.

ఉత్తరప్రదేశ్‌లో సోషలిస్టు విజయము

లక్నో, సెప్టెంబరు 10: అలిఘర్ కొయిల్ సెంట్రల్ నియోజకవర్గము నుండి ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీకిజరిగిన ఉపఎన్నికలో సోషలిస్టు అభ్యర్థి శ్రీమాన్ ఖాన్ సింగ్ కాంగ్రెసు అభ్యర్థి అనంతరామ్‌వర్మను ఓడించి ఎన్నికైనట్లు సోషలిస్టు పార్టీ కార్యాలయానికి వార్తవచ్చింది. సింగుగారికి 488 వోట్లు ఎక్కువ వచ్చాయి. పబ్లిక్ సర్వీసు కమీషను సభ్యునిగా నియమించబడిన వఫీఖ్ అహమ్మద్ రాజీనామా యివ్వడంవల్ల ఈ స్థానానికి ఎన్నిక జరిగింది. ఆవాస్థితిన్ని కారణేత్త్వ స్పష్టపడలేదు.

హరిజన్ వారపత్రికల కొత్త సంపాదకుడు

మష్రూవాలా స్థానే నదన్ భాయ్ దేశాయి

సూరత్, సెప్టెంబరు 11: కీ॥ శే॥ కిషోరీలాల్ మష్రూవాలా స్థానే హరిజన్ వారపత్రికల సంపాదకునుగా శ్రీ నదన్ భాయ్ ప్రభుభాయ్ దేశాయి గారిని నియమించ నవజీవన్ ట్రస్టుబోర్డువారు నేడు నిర్ణయించారు. శ్రీ నదన్ భాయ్ దేశాయి యిప్పుడు హరిజన్ అసిస్టెంటు ఎడిటరుగా వున్నారు. అహమ్మదాబాదు మునిసిపల్ సంఘ అధ్యక్షులునుకూడాను. హరిజన్ పత్రికకు కీ॥ శే॥ మష్రూవాలా చేసిన ప్రశస్త సేవను ప్రశంసించే తీర్మానాన్ని కూడా ట్రస్టు బోర్డువారు చేశారు. శ్రీ మురార్జీ దేశాయిగారు అధ్యక్షతవహించారు. శ్రీమతి మణి బెన్ పటేలు కూడాసభలో పాల్గొన్నది. శ్రీ మురార్జీ దేశాయి, మణిబెన్ పటేలు తరువాత ఎ. ఐ. సి. సి. సభకు ఇండూరుకు బయలుదేరి వెళ్ళారు.

గాయకులను ఎంచుకోడానికి జూరీలు

రేడియో సంగీతసంఘాల నిర్ణయము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: రేడియో గాయకులను ఎంచుకునే ఉత్తర దక్షిణ ప్రాంత సంఘాల సంయుక్త సభను బుధవారంనాడు డా॥ కేస్కర్ ప్రారంభించిన తరువాత ఉభయప్రాంతాల సంఘసభలు విడివిడిగా జరిగాయి. ఉత్తరాది సంఘంవారు ఉత్తరదేశములోని ఆరు కేంద్రాలకు ఆరు జూరీలను యేర్పరిచారు. బొంబాయి, అహమ్మదాబాదు, లక్నో, ఢిల్లీ, కలకత్తా, నాగపూరు కేంద్రాలలో ఈ జూరీలు సమావేశమవుతవి. ప్రతిజూరీకి ఆస్కేన్ అధ్యక్షుడయిన పండిత రతన్ జాంకర్ అధ్యక్షత వహిస్తారు.

ద. ప్రాంత సంఘసభకూడా అప్పుడే జరిగింది. ఢిల్లీ సభకు రానివారితో సంప్రదించి మద్రాసులో వివరాలన్నీ పరిష్కారం చేయడానికి న్యా॥ టి. ఎల్. వెంకటరమణఅయ్యర్ అధ్యక్షత నుజరిగిన ఈ సభ నిశ్చయించింది. దక్షిణదేశంలో గాయకుల ప్రావీణ్యం పరీక్షించడానికి మద్రాసు, విజయవాడ, ట్రిచినాపల్లి, త్రివేంద్రం, మైసూరు కేంద్రాలుగా వుంటాయి. ఎ. ఐ. ఆర్. ప్రతి కేంద్రమునందలి జూరీకి గాయకుల జాబితాను యిస్తారు. వారిని పరీక్షించి వారి యోగ్యతప్రకారము జూరీ వారిని తరగతులుగా అత్యుత్తమ, ఉత్తమ, తరగతులుగా విభజిస్తుంది. ప్రసిద్ధగాయకులను పరీక్షించరు. జూరీ సభ్యత్వం లేకుండా ఎవ్వరిని రేడియోలో పాడనివ్వరు. ప్రతి సెక్షను ఉపాధ్యక్షుడు పరీక్షకులను నియమిస్తాడు.

జబల్‌పూరు కార్పొరేషను ఖజానా దోపిడి యత్నం

జబల్‌పూర్, సెప్టెంబరు 12: జబల్‌పూరు కార్పొరేషను ఖజానాను దోచే ప్రయత్నం 10వ తేదీ రాత్రి జరిగింది. కొంతమంది దుండగులు భవనాకప్పమీద వెలుతురు రావడానికి అమర్చిన గాజు పెంకులను ఊడబెరికి లోపలికి ప్రవేశించి ఇనపపెట్టెను తెరిచి దానిలోవున్న 2 గ్రాము చెక్కులను ఎత్తుకపోయారు. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

బొంబాయి గ్యాస్‌వర్కర్ల సమ్మె విరమణ

బొంబాయి, సెప్టెంబరు 11: 13 రోజులనుండి జరుగుతున్న బొంబాయి గ్యాస్‌వర్కర్ల సమ్మెను ఆ పనివారి యూనియన్ నాయకుడు జోగ్లేకరు విరమించారనే చెప్పవచ్చు. సమ్మె చేస్తున్న వర్కర్లు తిరిగి డ్యూటీలో చేరి పిలవడానికి గాను గ్యాస్ కర్మాగారాలను తిరిగి తెరవాల్సిందని అయన కర్మాగారాధికారులకు వ్రాశారు. ఈ పనివారి కోర్కెలను పరిష్కర్త నిర్ణయానికి పంప కార్మిక శాఖమంత్రి శాంతిలాల్ షా మొదట నిరాకరించారు. కాని ఈ కోర్కెలను తిరిగి విచారించ ఆయన అంగీకరించాడు. సమ్మె ఉద్దేశ్యం చాలావరకు నెరవేరిందని సమ్మెదార్లు తెలుపుతున్నారు. జోగ్లేకర్ ఉత్తరానికి కర్మాగారాధికారులు యింకా సమాధానం పంపలేదు. ఏదేమైనప్పటికీ, సమ్మె 24 గంటలలో అంతమవుతుందని అనుకుంటున్నారు. సమ్మె ప్రారంభమైన నాటి నుండి 'ఆమరణ నిరశన వ్రతం' పూనివున్న శ్రీమతి అంకీకర్ లేకర్, గ్యాస్ వర్కర్ల యూనియన్ కార్యదర్శిని, రేపు ప్రాయోపవేశాన్ని విరమించవచ్చును. నేడు అనేకవందల గ్యాస్ వర్కర్లు బొంబాయి కార్పొరేషను యెదుట ప్రదర్శనాలు చేశారు. ఆగస్టు 30 తేదీనుండి బొంబాయి వీధులలో వెలగకుండా వున్న గ్యాస్ దీపాలను తిరిగి వెలిగించాలని వారు కేకలు వేశారు.

పరీక్షలకు విద్యార్థుల గైర్‌హాజరు

బందరు, సెప్టెంబరు 12: విచక్షణ లేకుండా, పట్టి ప్రశ్నకొనికి ఫీజువసూలు చేసి, సమాధానపత్రాలు వ్రాయడానికి ముట్టిషు కాగితాలు ఇచ్చినందుకు నిరసనగా హిందూకాలేజీలో తరగతి విద్యార్థులు నేడు పరీక్షలకు వెళ్ళడం మానుకొన్నారు.

క్రీడారంగం:

స్కార్‌బరో క్రికెట్ మాచ్ డ్రా

ఆఖరురోజున ఫద్కార్ అద్భుత బౌలింగు

స్కార్‌బరో, సెప్టెంబరు 12: ఇండియా క్రికెటుజట్టూ, పియర్సు జట్టూ ఆడిన క్రికెట్‌మాచ్ నేడు డ్రాగా ముగిసింది. పియర్సు జట్టు మొదటిఇన్నింగ్సు 68 పరుగులతో పూర్తిచేసి, వరసనే రెండోఇన్నింగ్సు ఆడారు. ఆటముగిసేసరికి 7 వికెట్లకు 116 పరుగులు మాత్రం చేయగలిగారు. ఇన్నింగ్సు ఓటమి నివారించుకోవటానికి ఫీకెంకా 74 పరుగులు తీయవలసివుంది. అయినా ఆట ముగిసేసరికి ఇంకా 4 వికెట్లు మిగిలివున్నందున మాచ్ డ్రా అయింది.

ఈమాచ్‌ని ఫద్కార్‌మాచ్ అనవచ్చు. అతను ఈపర్యటన ఆటలన్నిటిలోనూ బాగానే ఆడాడుగాని ఈ మాచ్‌లో విశేషప్రజ్ఞ కనబరచాడు. దానికి అదృష్టంకూడా కలిసివచ్చింది. 16 ఓవర్లలో 26 పరుగులు మాత్రం యిచ్చి 7 వికెట్లు టపటపా పడగొట్టాడు. 16 ఓవర్లలో ఆమెయిడెన్ ఓవర్లే. పియర్స్‌జట్టు దాదాపు ఒక టెస్ట్ జట్టుతో సమంగా ఎంచదగినంత బలమైనదే. అందుచేత ఆ జట్టుతో ఆటలో ఈ విశేషం సాధించడం కన్నా ఫద్కార్ కోరతగిందిలేదనవచ్చు, మొత్తంమీద ఈ మాచ్‌లో ఫద్కార్ ఆట ఇండియాజట్టుకు విజయావకాశం కలిగించి, గౌరవం నిలబెట్టింది.

నేడు పియర్స్‌జట్టు మొదటిఇన్నింగ్సు కొనసాగించారు. ఫద్కార్ సరితప్పకుండా, ఎదిరిని వాతయార్బాలన్న కొంతతో ఆడి వరసగా చేయిలీ, ఇవాన్స్, బెద్సర్‌లను చిటుకు చిటుకున అవుటుచేశాడు. రామ్‌చంద్ మెకార్తేను అవుటు చేయటంతో పియర్స్‌జట్టు మొదటి ఇన్నింగ్సు 68 పరుగులతో ముగిసింది. తర్వాత ఆ జట్టే రెండో ఇన్నింగ్సు ఆరంభించగా ఫద్కార్ సింప్సన్‌ను, గులాం మహమ్మద్ హట్టన్‌నుఅవుటు చేశారు. తర్వాత వానవచ్చిలంచికిముందు 25 నిమిషాలు, తర్వాత 5 నిమిషాలు ఆటసాగలేదు. తర్వాత గ్రావనీ, మే ధైర్యంతో కొంతసేపు ఆడారు. గ్రావనీ అవుటు కావటంతో వారిబలం పడిపోయి నట్లయింది. తర్వాత మళ్ళీ 10 నిమిషాలు వర్షం కురిసింది. తర్వాత రెండు జట్లూకూడా బహుశ్రద్ధతో ఆడారు. ఆటవేళ అయిపోయేసరికి పియర్స్ జట్టు అందరూ అవుటు కావందున మాచ్ డ్రా అయింది.

హైదరాబాద్ ఒలింపిక్ పోటీలు

హైదరాబాదు, సెప్టెంబరు 12: ఈ రాష్ట్రంలో ప్రతియేడాదీ ఒలింపిక్ పోటీలు జరపడానికి ఒక సంఘం ఏర్పడింది. దీనికి సమాచారశాఖమంత్రి బళ్లారి బసవరాజుగారు అధ్యక్షుడు. ఈ యేడాది డిసెంబరు ఆఖరువారంలో ఈ పోటీలు జరుగుతాయి.

హైదరాబాదులో స్టేడియం ఒకటి కట్టే ఆలోచనకూడా వున్నట్లు తెలిసింది. ఈ సందర్భంలో బసవరాజుగారి అధ్యక్షతను త్వరలో క్రీడాసక్తులైన పారిశ్రామికుల, వర్తక శిఖామణుల సమావేశం ఒకటి జరుగనున్నది.

అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీ

బెంగుళూరు, సెప్టెంబరు 12: రెండవ అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీ ఈ 21న ఇక్కడి పుట్టన్న శెట్టి హాలులో జరుగుతుంది. ఇండియా తరఫున కల్యాన్ పూరర్ జయంత్, తంగవేలు తిరువేంగడం ఇంగ్లాండు ఆటగాళ్ళయిన జానీలీచ్ రిచర్డు బెర్గ్‌మన్‌లతో ఆడతారు. లీచ్, బెర్గ్‌మన్ 20న

మద్రాసుపై తమిళుల హక్కు

రాష్ట్రఆర్థికమంత్రి వాదం

మద్రాసు, సెప్టెంబరు 13: "తమిళభాష వికసించడానికి తమిళులకుకూడ ప్రత్యేకరాష్ట్రం కావాలి. ఆరాష్ట్రం ఇతరులతో సంబంధంలేనిది గాకుండా భారత యూనియన్ అంతర్భాగమై ఉండాలి. ప్రత్యేకరాష్ట్రానికి ఆంధ్రులే ఆత్రంగా ఉన్నారుగాని తమిళులు ఆత్రంగా లేరనుకుంటున్నారు. ఇది పూర్తిగా తప్పు.అభిప్రాయం ప్రత్యేకరాష్ట్ర నిర్మాణానికి తమిళులుకూడా ఆంధ్రులంత ఆత్రంగానే ఉన్నారు. అయితే ఆంధ్రులమాదిరి అందుకు సత్యాగ్రహాలు సాగించే స్థితిలో లేరు" అని మద్రాసుప్రభుత్వ ఆర్థిక శాఖా మంత్రి సి. సుబ్రహ్మణ్యంగారు నిన్న సాయంత్రం భారతి ఉత్సవంలో పాల్గొంటూ చెప్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఇట్లా చెప్పారు. "ఆంధ్ర తమిళ రాష్ట్రాల సరిహద్దుల నిర్ణయం ఒక్కటే అష్టంకుగా ఉన్నది. వివాదము, తగూలేని విరమూల్లో కూడా మాకు హక్కు ఉన్నదని, కొందరు అనడం మన దురదృష్టం. ఉన్నతస్థానాల్లో ఉన్నవారుకూడా మద్రాసు మహా పట్టణం మధ్యవర్తిత్వం పెట్టుకోమనడం దురదృష్టం. ఇట్టిఉద్దేశ్యాలను తుంగలో త్రొక్కివేయాలి. మద్రాసు నగరం నిర్వివాదంగా తమిళుల సొత్తేనని ప్రతివారు స్పష్టంగా గమనించవలసిన స్పష్టమైన విషయం. మద్రాసునగరం తమిళదేశ అంతర్భాగమనీ, అదే తమిళదేశ రాజధానీ నగరం కాగలదనీ అరమరలేకుండా మన ముఖ్యమంత్రి రాజాజీ ఉద్ఘాటించి ఉన్నారు."

"మనకు ప్రత్యేకరాష్ట్రం వచ్చే వరకు ఇతరభాషలవారితో కలిసి పని నిర్వహించుకోవలసి రావడం మన దౌర్భాగ్యం. ఈ పరిస్థితులు యెంత త్వరితంగా అంతంచెయ్యగల్గితే అంత అందరికీకూడా శ్రేయస్కరము. ఈ

ఇండియా ఆటగాళ్ళతోనూ, మైసూరు ఆటగాళ్ళతోనూ ఎగ్జిబిషన్ మాచ్‌లు ఆడతారు. వీటిలో పాల్గొనే మైసూరు ఆటగాళ్ళు: ఎం. వి. ఎస్. విఠల్, కె. వి. రాజారావు, కె. నాగరాజ్, సెవదాసానీ,

మైసూరు రాష్ట్ర టేబుల్ టెన్నిస్ పోటీలు ఈ 22 నుంచి 27 వరకూ జరుగుతాయి. తిరువేంగడం సయీద్ సుల్తానా, హరిహరశాస్త్రి, అష్ఫాక్ అలీ పాల్గొంటారు.

సంగతి అంతమందీ ఎంతగానో అనుకుంటున్నారు. అయితే ఈ సమస్య సామరస్యంగా పరిష్కారం గావాలన్నదే మనఅందరికోరిక. న్యాయమూ, ధర్మమూ తమిళులపక్షాన ఉన్నవి, అందువలన మనం కలతచెంద పనిలేదు, ఎన్ని సత్యాగ్రహాలు ప్రారంభమైనా, అవి యెంత తీవ్రతరంగా సాగించబడినా సెక్రటేరియట్ ముందర ప్రాణాలుపోయేదాకా ప్రాయోపవేశ దీక్షలు పూనుకోబడినా పరిస్థితి ఇంచుకైనా మారదు. మద్రాసు నగరం తమిళులసొత్తు అని అందరూ గమనించాలి."

"భారతి రాష్ట్రోత్సవాలలో జరిపిన తమిళ ప్రజానీక అపూర్వోత్సాహాలు జగత్ప్రసిద్ధమైన ఉత్తమ తమిళసాహిత్యగ్రంథరచనకు ఉపక్రమింపబడితే ఎంతబాగుంటుందని రాజాజీ నాతో అన్నారు. తమిళభాష యొంగు కీర్తిప్రతిష్ఠలు దిగంతవిశ్రాంతమై వెలుగొందాలని మనం ఆత్మంతిమూ కోరుతున్నాము. అట్టిఎడ తమిళభాషలో వెలువడిన ఏ ఒక్క గ్రంథంగాని యితరభాషలలోకి అనువదింపబడవలసినదిగా మనం రచించగల్గినామా? అందాకా మనం విశ్రమించరాదు. చనినవాళ్ల కార్యవీర్యాల పొగుడుకుంటూ ప్రొద్దుపుచ్చడంమనం మానెయ్యాలి."

"అరవభాషామృతమును ప్రపంచం నలుమూలలా అందిచ్చేట్లు పదహారణాల తమిళుడు ప్రతివాడూ తన ఆదర్శంగా చేసుకోవాలి. జగత్తులో అంతా తమిళాన్ని కీర్తించేస్థితి తెచ్చేవరకు ఊరుకోరాదు తమిళభాష యొందుకు ఇట్టి శోభను,అలంకారాన్ని మనంకూర్చాలి. మంచి ఎరువువేస్తేగాని పుష్కలంగా పంటపండదు. అట్లాగే మహాకవులను, మనం బయలుదేరతీస్తేగాని మహోత్కృష్టమైన కాపురతనకు లభ్యంగాజాలవు."

భారతపాటల పోటీలో నెగ్గినవారికి మంత్రిగారు బహుమతులను పంచిపెట్టారు.

పి. శ్రీ ఆచార్య, ఎస్. సంజీవి మున్నగువారలు భారతి కవిత్వప్రాశస్త్యాన్ని కీర్తించారు. శ్రీ శివజ్ఞానగ్రామణి మాటలాడుతూ తమిళులు అన్నిరంగాల్లోను, భారతదేశంలో అగ్రతాంబూలాన్ని అందుకొని, ఆదర్శవంతులు అవలసిన కర్తవ్యాన్ని భారతి స్మరణకు తెచ్చాడన్నారు.

సంగీత కాలక్షేపంలో సభ ముగిసింది.

డాక్టరు గోస్వామిగారు

రెండు మాసముల క్రిందట మద్రాసులో జరిగిన అద్భుత చికిత్స వలన వెను వెంటనే లాభము పొందిరి. ప్రపంచప్రఖ్యాతిగాంచిన డాక్టరు గోస్వామిగారు కలకత్తా. [illegible] వారు మద్రాసులో మకాము చేసి యున్నారు.

ఫోను: నెం. 85808.

ప్రఖ్యాతిపైన డాక్టరు యోగాచార్య గోస్వామిజీ ఖండాంతర ప్రయాణముల నుండి తిరిగి వచ్చినారు) హిందూదేశ మాజీ గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి, బొంబాయి, మద్రాసు, సింధు మాజీ గవర్నర్లు, మైసూరు, కొచ్చిన్, తిరువాన్కూరు మహారాజులు మంత్రులు మరియు ప్రపంచములోని అనేక ప్రముఖుల మెప్పులను పొందినారు. గోస్వామిజీ చెముడు, మూగ, [illegible] మూర్ఛ, పక్షవాతము, [illegible] నివారించుటలో [illegible]

[illegible]

కావలెను

[illegible]

Chitranjali Film P&D Co. Ltd, 8/1, Madan Street, Calcutta-13.

దక్షిణ రైల్వే

[illegible] (Hourdis Blocks) [illegible]

[illegible]

రక్త విరేచనములకు

[illegible] (Kurchi) [illegible]

అనాబిన్

[illegible]

బెంగాల్ కెమికల్

[illegible]

గుణదల రాళ్లగనిలో ముగ్గురి మరణం

ప్రమాదవశాత్తు గుట్టపెళ్ళలు కూలిపాటుతో జరిగిన దుర్ఘటన

విజయవాడ, సెప్టెంబరు 12: ఇక్కడికి దగ్గరగా ఉన్న గుణదలలో రాళ్లగనియందలి గుట్టపెళ్ళలు ఆకస్మికంగా కూలిపడి, చిన్న నాయుడు, [illegible] ఇద్దరు పనివారు అక్కడికక్కడే చనిపోయారు. ఇంకొకడు ఆసుపత్రిలో మరణించాడు.

8 మంది పనివారు గనిలో రాళ్లు తీస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. మిగిలిన 5 గురూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

రేడియో

సోమవారం, సెప్టెంబరు 15వ తేదీ.

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు, 7-15 మద్రాసు (బి) వలె, 7-30 మద్రాసు (ఎ) వలె, 8 ఆంగ్లమున వార్తలు.

[illegible]

సినిమా

నగరంలో సినిమాలు

కాసినో, బ్రాడ్వే	కల్యాణం పణ్ణిప్పార్	(తమిళం)
గెయిటీ, పర్యాని, భారత్	'జమీందార్'	,,
సినిమా సెంట్రల్	'మగుడి నాట్టు ఇళవరసి'	,,
సరస్వతి	[illegible]	,,
శ్రీకృష్ణా, చిత్రా	'[illegible]'	,,
లక్ష్మి (అమింజకరై)	'మోహన సుందరం'	,,
సన్	'పాతాళ భైరవి'	,,
పారగన్, లక్ష్మి (పెరంబూర్), తిరంగం	'చిన్న దురై'	(తమిళం)
కపాలి	'మల్లీశ్వరి'	(తెలుగు)
అశోక్, రాజకుమారి	'నూ'	(హిందీ)
ప్రభాత్	'సర్ చాయ్'	,,
మురోంఙి	'సగాయ్'	,,
పైరెక్టు	'బహురాణి'	,,
స్టార్	'నౌబహార్'	,,
Minerva	Valley of Eagles	
New Globe	The Prince Who Was a Thief	
Midland	I Dood it	
Roxy	Black Rose	
Odeon	The Well	
New Elphinstone	Something to Live For	

గాంధీ ఫిలిమ్స్ కమిటీ

దేవదాసుగాంధీ అధ్యక్షత క్రింద పనిచేస్తున్న గాంధీఫిలిమ్స్ కమిటీవారు త్వరలో గాంధీజీ జీవితచరిత్రకు సంబంధించిన మూడుచిత్రాలను దేశమంతటా విడుదల చేయనున్నారు. "భారతవాణి" అనే 400 అడుగుల చిత్రంలో 1931 లో గాంధీజీ చేసిన యూరప్ పర్యటన దృశ్యాలు ఉంటాయి. "సముద్రతీర ప్రార్థనలు" అనే 400 అడుగుల చిత్రంలో 1944 లో జూహూ (బొంబాయి)లో జరిగిన ఒక ప్రార్థనసభ చూడవచ్చును. "నవకాళీ" అనే 400 అడుగుల చిత్రంలో 1947 లో గాంధీజీ చేసిన నవకాళీ పర్యటన చూడగలం.

ఇవిగాక మరో కొన్ని [illegible] చిన్న డాక్యుమెంటరీ చిత్రాలు, ఒక పెద్ద జీవితచరిత్ర చిత్రం కూడా గాంధీఫిలిమ్స్ కమిటీవారు ప్రస్తుతం తయారు చేస్తున్నారు.

"ఇనప తెరలు"

జె. బి. ప్రీస్ట్లీ రచించిన "An inspector calls" అనే నాటకాన్ని అనుసరించి తెలుగులో శ్రీ కొప్పరపు సుబ్బారావుగారు వ్రాసిన "ఇనప తెరలు" అనే సాంఘిక నాటకం నేటి సాయంత్రం (14-9-51) 6-30 కు మైలాపూర్, రసికరంజనీ సభ మందిరంలో ప్రదర్శింపబడుతోంది. మద్రాసు, యూనియన్ థియేటరువారు ఈ నాటకం ప్రదర్శిస్తున్నారు.

భారతీయ ఫిల్ము ప్రతినిధుల అమెరికా ప్రయాణం

ఈనెల 12 వ తేదీన 14 మంది భారతీయ ఫిల్ము పరిశ్రమ ప్రతినిధులు న్యూఢిల్లీనుంచి అమెరికాకు విమానంలో బయలుదేరారు. వీరు 15వ తేదీన న్యూయార్కు నగరం చేరుకుంటారు. హాలీవుడ్ నిర్మాతల చేత ఆహ్వానింపబడిన ఈ ప్రతినిధులు న్యూయార్కులో భారతీయ కౌన్సిల్ జనరల్ ను, నగర మేయరును, [illegible] [illegible]

[illegible]

గజానన ప్రొడక్షన్సువారి "కోడరికం"లో ఎస్. వరలక్ష్మి, రామచంద్ర కాశ్యప్.

ఎస్. ఆర్. ఏ. వారి "లేడీ డాక్టర్"లో కొత్త నటుడు విజయకుమార్.

నాట్యాచార్య రామకృష్ణగారి అధ్వర్యాన, శ్రీ వడ్డాది బాపిరాజుగారు విశాఖపట్నంలో నెలకొల్పిన ఔత్సాహిక నృత్యపాఠశాల.

నేపాళ ప్రభువు గత వారంలో ఢిల్లీ వచ్చినప్పుడు ప్రధాని నెహ్రూ, ఆయన్ను విమాన కేంద్రంలో కలుసుకుని ఆహ్వానించారు.

[illegible] తెప్పించిన [illegible] చేపలు. [illegible]

మద్రాసు వివేకానంద కళాశాల సంస్కృతి సంఘంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారి ప్రసంగం.

తంతి తపాలాశాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగులసభ, ఒంగోలు; ఈసభకు శ్రీ నాయని నరసింహారావు నాయుడుగారు అధ్యక్షత వహించారు.

కలకత్తాలో నిర్మించబడిన ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ నూతన భవనములకు, గత 6వ తేదీన భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం జరిపారు. చిత్రంలో, శ్రీయుతులు లక్కరాజు సుబ్బారావు, ధూర్జటి సుబ్రహ్మణ్యం, కస్తూరి నరసింహారావు, పిళ్లారిసెట్టి పార్థసారథినాయుడు, పాతూరి వరదేశరావు మొదలైన ప్రముఖులు వున్నారు.

రాయలసీమ క్షామ ప్రాంతాలలో సేవచేసిన సైనికాధికారులకు మద్రాసు పురప్రముఖుల సన్మానం. సైనికాధికారుల మధ్య నిలిచియున్నవారు, మద్రాసు మేయర్.

రాజమహేంద్రవరం రవాణాదారుల సంఘంవారికి, చిత్తూరుజిల్లా వేపంజేరి ఫిర్కా ప్రజల కృతజ్ఞతాంజలి. సభకు మద్రాసు అసిస్టెంటు డిస్ట్రిక్టు కలెక్టర్ శ్రీ పి. రామమూర్తిగారు అధ్యక్షత వహించారు.

[illegible]

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.